
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 27 , సెప్టెంబర్ 2024 16 పేజీలు

# బంగారు బిస్కెట్లు ఇస్తామంటూ మోసం

- 5 గురు నిందితుల అరెస్ట్
- రూ.7 లక్షల నగదు, రూ.3 లక్షల 80వేల నకిలీ కరెన్సీ స్వాధీనం
- ఒక ఆటో, 2 మోటార్‌బైకులు, 9 సెల్‌ఫోన్లు సీజ్
- 3 నకిలీ బంగారు బిస్కెట్లు పట్టివేత

3లో...

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



# పొలిమేర్లు దాటని పొల్యూషన్ శాఖ

2లో..





- కార్యనిర్వాహకులకు చుట్టాలు అవుతున్న చట్టాలు
- కాలుష్యం కోరల్లో పల్లెలు
- ఉసురు తీస్తున్న క్వారీలు
- అక్రమాల్లో ఆరితేరిపోతున్న క్రషర్‌లు

భువనగిరి, ప్రభాతవార్త :

యాదాద్రి జిల్లాలో పుట్టగొడుగుల్లా పుట్టకొస్తున్న క్రష్టర్‌లతో కొన్ని ప్రాంతాల్లో పర్యావరణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం దాపురించింది. జనావాసాలకు సమీపంలోనే క్రషర్‌లను ఏర్పాటు చేస్తుండడంతో చుట్టుపక్కల గల గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురి కావాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. నిబంధనలకు తూట్లు పొడుస్తూ ... కంకరమిల్లులు (స్టోన్ క్రషర్‌లు), క్రషర్‌లు, హర్ట్‌మిక్స్ ప్లాంట్‌లతో గాలి పొలాలు, నీటి వనరులు, కాలుష్యం బారిన పడతున్నాయి. జిల్లాలో సుమారుగా 150 క్వారీలు కొనసాగుతున్నట్లు సమాచారం. కాగా జిల్లాలోని బొమ్మలరామారం, పోచంపల్లి, చౌటుప్పల్, తదితరమండలాల పరిధిలో కొనసాగుతున్న కొన్ని క్రషర్ మిల్లులు నిబంధనలను గాలికి వదిలేస్తున్నాయి. వీటిని నిరోధించాల్సిన పరిశ్రమల శాఖ, మైనింగ్, విద్యుత్, కాలుష్య నియంత్రణ మండలి వంటి విభాగాలు చూసి  చూడనట్లు వ్యవహరిస్తుండడంతో క్రషర్‌ల నిర్వహకులదే ఇష్టారాజ్యంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి



## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

ప్రభాతవార్త, సూర్యాపేట

చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి చాకలలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎడమ కాల్వలో పడి గల్లంతైన

# మృతదేహం లభ్యం

మరొక మృతదేహం కోసం పోలీసుల గాలింపు

3లో...

నిడమనూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:



# సమీపిస్తున్న సీఎంఆర్ గడువు

2లో..

- ఈనెల 30తో ముగియనున్న గడువు,
- 2,19,390 టన్నులు పెండింగ్
- గడువు ఇచ్చినా నిర్లక్ష్యం చేస్తున్న మిల్లర్లు
- గడువులోపు సీఎంఆర్ ఇవ్వకపోతే చర్యలు అంటున్న అధికారులు

ప్రభాతవార్త, సూర్యాపేట

కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) ఇచ్చే విషయంలో మిల్లర్లు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే మిల్లర్లు సిఎంఆర్ ఇచ్చే విషయంలో అనేక సార్లు గడువు ఇచ్చారు. అయినప్పటికి నిర్లక్ష్యం చేయడంతో అధికారులు మిల్లర్లకు నోటీసులు కూడా జారీ చేశారు. అయినప్పటికీ స్పందన కొరబడింది. ఈ నెల 30 తుది గడువుగా నిర్ణయించారు. గడువు సమీస్తుండడంతో ఈ మేరకు సీఎంఆర్ మిల్లర్లు ఇస్తారో రెండు మూడు రోజుల్లో బయట పడుతుంది. అధికారులను లెక్కచేయకుండా మిల్లర్లు వ్యవహారించడం పట్ల అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 30 లోపు సీఎంఆర్ ఇవ్వకపోతే 2023-24 వానాకాలం, యాసంగి సీజన్లకు సంబంధించి సీఎంఆర్ టార్గెట్ ఇప్పటివరకు 50 శాతం కూడా పూర్తి కాలేదు. వాస్తవంగా జూన్ 30 నాటికి సీఎంఆర్ పూర్తి చేయాలి. పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వము మరో 90 రోజులు గడువు పెంచింది.



2లో..

# చెరువు శిఖంలో నిర్మాణాలు

- గ్రామాల్లో అన్యాక్రాంతమవుతున్న చెరువులు,  పట్టించుకోని అధికారులు
- మండలాల్లో కూడా హైడ్రా తేవాలని తిరుమలగిరి మండల ప్రజల వేడుకోలు

తిరుమలగిరి 26 ప్రభాతవార్త

తిరుమలగిరి మండలంలో చెరువులు, కుంటలు అన్యాక్రాంతమవుతున్నాయి. ఒకప్పుడు చెరువులు, కుంటలు విశాల భూభాగంలో నిండు కుండలా ఉండేవి. కానీ రోజు రోజుకు ఆ భూములు ఆక్రమణలకు గురవుతూ తగ్గిపోతున్నాయి. ఇంత జరుగుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని ఇక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. తిరుమలగిరి మండలంలోని చెరువు శిఖాలలో ఎఫ్‌టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలోనే ఇళ్ల నిర్మాణం జరుగుతుంది. అధికారులు పట్టించుకోకపోవడంతో దీనిని అలుసుగా తీసుకున్న కొంతమంది చెరువులు, కుంటలను ఆక్రమించి యధేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారు. మరికొంత మంది ఈ భూములను ఆక్రమించి రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు గుంట చొప్పున అమ్ముకుంటున్నారు. ఇంత జరుగుతున్న తీరు ఇది.. ప్రభుత్వ ఆస్తులే కదా.. అవి ఏమైతే మాకేంటి అన్నట్లుగా అధికారులు ఉంటే కబ్జాలు, ఆక్రమణలు ఎక్కువయ్యాయి.

## పొలిమేరలు దాటని పొల్యూషన్ శాఖ

భువనగిరి, ప్రభాతవార్త :

**మొదటి పేజి తరువాయి:** మైనింగ్ తవ్వకం నుంచి మొదలుకుని ప్రాసెసింగ్, రవాణా, ప్రధాన ప్రాసెసింగ్, శుద్ధి చేయడం వరకు వాయు కాలుష్యం చోటుచేసుకుంటుంది. అనుమతులు గోరంత తీసుకుని అక్రమాలను క్వారీ నిర్వహకులు ఆరి తేరి పోతుండడంతో ప్రభుత్వానికి రావాల్సిన కోట్లాది రూపాయల ఆదాయం గండి పడుతుందని ఆరోపణలు ఉన్నాయి. క్రషర్‌లు ఏర్పాటు చేయాల్సిన భూమిలో కొంత భూమికి మాత్రమే నాలా కన్వర్షన్ పొంది మొత్తం భూమికి కన్వర్షన్ పత్రాలు పొందినట్లు జిల్లాలో కొంతమంది క్రషర్ నిర్వహకులు తప్పుడు పత్రాలు సృష్టించి పీఎస్ఐపాస్‌లో ధరఖాస్తులు పెట్టి అనుమతులు పొందారన్న ఆరోపణలు లేకపోలేదు. నిబంధనల ప్రకారం ఎవరైనా పరిశ్రమ ఏర్పాటు చేయాలంటే ముందుగా సర్వే నెంబర్‌లు, అందులో ఉన్న భూమి ఎంత అన్నదానిపై పూర్తి వివరాలు ఉండాలి. వ్యవసాయ భూమి, వ్యవసాయేతర భూమి అన్న విషయంలో స్పష్టత ఉండాలి. ఒకవేళ వ్యవసాయ భూమి అయితే దాని వ్యవసాయేతర భూమిగా నాలా కన్వర్షన్ చేసిన తరువాతనే ఇండస్ట్రీ ఏర్పాటుకు ధరఖాస్తు చేసుకోవాలి. కొంతమంది క్వారీ నిర్వహకులు మాత్రం జిల్లా అధికారులను బురిడి కొట్టించి దొడ్డిదారిన అనుమతులు పొందారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా అనుమతులు ఉండవు ... నిబంధనలను పట్టవు ... పట్టా భూమిలో మైనింగ్ పేరిట కొందరు వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాతావరణాన్ని కాలుషితం చేస్తూ అక్రమంగా క్రషర్‌లు నిర్వహిస్తున్నారు. కాలుష్య నియంత్రణ మండలి పట్టించుకోకపోతుండడంతో పరిసర గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రస్తుతం కొంతమంది క్వారీ నిర్వహకులు బినామీకు లీజ్ తీసుకుని ఖనిజ సంపదను అడ్డగోలుగా దోచేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. నిబంధనలప్రకారం 20 అడుగుల మేరకే డ్రిల్లింగ్ చేయాల్సి ఉండగా .. కొన్ని చోట్ల 100 ఫీట్ల వరకు డ్రిల్లింగ్ చేసి బ్లాస్టింగ్ చేస్తున్నారన్న సంఘటనలు సైతం జిల్లాలో లేకపోలేదు. ఇందుకు ఉపయోగించే జిలెటిన్ స్టిక్స్‌ను పెద్ద ఎత్తున నిల్వ ఉంచుతుండడంతో సమీప గ్రామాలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీయాల్సిన పరిస్థితులు నెలకొన్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కదానికి అనుమతి తీసుకుని రెండు కానీ అంతకంటే ఎక్కువ క్వారీలు నడిపిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న క్వారీ యజమానులపై ఉక్కుపాదం మోపాల్సిన అధికారయంత్రాంగం క్షేత్రస్థాయిలో క్వారీలను తనిఖీ చేయడానికి సాహసం చేసే అధికారే కరువైన వాతావరణం నెలకొన్నది. అవినీతి అధికారుల అండగా అనుమతులకు మించి యద్దేశ్చగా నిబంధనలకు విరుద్ధంగా ప్రజాధనాన్ని దోచేస్తున్నా పట్టించుకోని అధికారులు తమకు ఫిర్యాదులు వస్తేనే వాటిపై చర్యలు తీసుకుంటామంటూ ఊపదంపుడు ఉపన్యాసాలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మోతాదుకు మించిన పేలుడులు నిర్వహిస్తుండడంతో క్వారీలకు సమీపంలోని నివాస గృహాలు బీటలు పారుతున్నాయి. క్రషర్‌లు నిర్వహణతో దుమ్ము, ధూళీ గాలిలో కలిసి వాతావరణం కలుషితం అవుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. కాగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి సమీపంలో కొంతమంది రియాల్టర్‌లు ప్రకృతి రమణీయతను దెబ్బతీస్తూ మైనింగ్ మాఫియా అడ్డగోలుగా గుట్టలను తొలిచేస్తున్నా వాటిని నిరోధించాల్సిన అధికారులు సైతం అటువైపు వెళ్ళే సాహసం చేయకపోతుండడంతో కోట్లాది రూపాయల విలువ చేసే ఖనిజ సంపద సైతం దొడ్డిదారిన దారిమళ్ళుతున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న క్రషర్‌ల, మైనింగ్ కేంద్రాలను తనిఖీ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులపై కొరడా ఝులిపించడంతో పాటు విద్యుత్ సరఫరాను సైతం దొడ్డిదారిన దారి మళ్ళిస్తూ విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వ్యక్తులపై ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.

## చెరువు శిఖంలో నిర్మాణాలు

తిరుమలగిరి 26 ప్రభాతవార్త

**మొదటి పేజి తరువాయి:** చివరకు చెరువులను కూడా వదలడం లేదు. ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో వేలాది ఎకరాలను కేటాయించి చెరువులను ఏర్పాటు చేస్తే ఇప్పుడు పెద్ద పెద్ద చెరువులన్ని మాయమవుతున్నాయని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలగిరి మండల పరిధిలోని మామిడాల గ్రామంలో సర్వే నెంబర్ 161లో 16.25 గుంటల విస్తీర్ణంలో చెరువు ఉంది.



**మామిడాలలో చెరువు శిఖంలో నిర్మించిన ఇళ్లు :**

ఈ చెరువు పక్కనే తొర్రూర్-తిరుమలగిరి ప్రధాన రహదారి ఉండడంతో చెరువు భూమిలోనే కొంతమంది నిర్మాణాలు చేపడుతున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చిన అవి ఏమి పట్టించుకోకుండానే నిర్మాణాలు జరుగుతున్నాయి. వీటితో పాటు చెరువులోనే అంగన్‌వాడీ మరియు ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన భవనాలు కూడా నిర్మాణాలు చేశారు. వర్షాకాలం వచ్చినప్పుడు అంగన్‌వాడీ పిల్లలు చిన్న పిల్లలు కావడంతో బహిర్భూమి మూత్రశాలకు వెళ్లినప్పుడు నీటిలో మునిగే అవకాశాలు ఉన్నాయని ఇక్కడ నిర్మించిన స్కూల్ భవనాలు తొలగించి అన్ని విధాలుగా అదునుగా ఉన్న ప్రదేశాలలో నిర్మించాలని ఇక్కడ ప్రజలు అంటున్నారు. అలాగే వెలిశాల గ్రామంలో సర్వే నెంబర్ 308లోని చెరువులో 94 ఎకరాల 21 గుంటల ఆయకట్టు ఉంది. ఈ చెరువు శిఖంలో కూడా యధేచ్ఛగా కొంతమంది నిర్మాణాలు చేపట్టారు. వీటితో పాటు మండలంలోని పలు చెరువులు, కుంటలు కూడా ఆక్రమణకు గురవుతున్నాయి. ఈ ఆక్రమణలపై ఫిర్యాదు చేస్తున్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోవడం లేదని ఇక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. వెలిశాల గ్రామంలో మెయిన్ రోడ్డుకు చెరువు ఆనుకోని ఉండడంతో కొంతమంది పక్కాగా భవనాలు ఏర్పాటు చేసుకున్నారు. అవి పూర్తిగా చెరువులో నిర్మించారని ఆ గ్రామ ప్రజలు ఆరోపించిన ఇరిగేషన్ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందని ఇక్కడ ప్రజలు ఆరోపిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో కూడా తహసీల్దార్‌కు వినతిపత్రాలు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయని ఇలాంటివి మరల పునరావృతం కాకుండా హైదరాబాద్‌లోనే హైడ్రా కాకుండా ఇక్కడ గ్రామాలలో హైడ్రా తెచ్చి చెరువులను కాపాడాలని ఇక్కడ మండల ప్రజలు కోరుతున్నారు.



**కనిపించని హద్దులు** : సాధారణంగా గ్రామాల్లో చెరువులు, కుంటలకు ఇరిగేషన్ అధికారులు హద్దులు నిర్ణయిస్తారు. కానీ మండలంలోని ఏ చెరువులు, కుంటలకు కూడా హద్దులు లేకపోవడంతో కొంతమంది యధేచ్ఛగా ఆక్రమణలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో భూముల ధరలు బాగా పెరగడంతో ఆక్రమణలు ఎక్కువైపోతున్నాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా చెరువులు, కుంటలను పరిరక్షించాలని ఆయా గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

**హద్దులు నిర్ణయిస్తాం : సత్యనారాయణ డిఈ ఇరిగేషన్ :**

మండలంలోని చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తాం. ఎఫ్‌టిఎల్ లోపు ఏలాంటి నిర్మాణాలు చేపట్టవద్దు. త్వరలోనే అన్ని చెరువులు, కుంటలకు సర్వే చేయించి హద్దులు వేయిస్తాం.

వై.దీనదయాళ్ : ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించిన వారిపై కేసులు నమోదు చేసి ఇప్పటికే చెరువులలో ఇల్లు నిర్మించుకున్న వారికి నోటీసులు ఇచ్చి వెంటనే ఆ నిర్మాణాలు తొలగించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

**దుంపల మురళీధర్‌రెడ్డి :** హైదరాబాద్‌లోనే కాకుండా జిల్లా మండలాల్లో హైడ్రాను కొనసాగించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని చెరువులో నీట మునిగిన ప్రాంతాల్లో ఇల్లు నిర్మాణం చేసినట్లయితే వెంటనే తొలగించాలని ఆయన సూచించారు.

## సమీపిస్తున్న సీఎంఆర్ గడువు

ప్రభాతవార్త, సూర్యాపేట

**మొదటి పేజి తరువాయి:.** ఈ నెల 30తో గడువు ముగియనుంది. రెండు మూడు రోజుల్లో 50 శాతం మేరకు సిఎంఆర్ మిల్లర్లు ఇస్తారా అనేది ప్రశ్నార్ధకంగానే మిగిలింది. రైతుల నుండి ప్రభుత్వము రెండు సీజన్లలో ధాన్యాన్ని సేకరించి మిల్లర్లకు అప్పగిస్తుంది. మిల్లర్లు తీసుకున్న ధాన్యాన్ని మర ఆడించి తిరిగి ప్రభుత్వానికి సీఎంఆర్ కింద 67% బబియ్యం ఇవ్వాల్సి ఉంటుంది. సూర్యాపేట జిల్లాలో 2023-24 వానాకాలం సీజన్లో ప్రభుత్వం 1,96,212 టన్నుల ధాన్యం సేకరించి జిల్లాలో 63 మిల్లులకు కేటాయించిందది. ఈ ధాన్యానికి మిల్లర్లు 1,39,690 టన్నుల బియ్యం ప్రభుత్వానికి ఇచ్చినట్లు సమాచారం అదేవిధంగా 2023-24 వేసంగి సీజన్‌గాను జిల్లాలో 47 మిల్లులకు 2,08,114 టన్నుల ధాన్యం సేకరించి అందజేశారు. నేనే పద్యంలో మిల్లర్లు 1,63,200 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా 13.50 శాతం మాత్రమే ఇచ్చారు. రెండు సీజన్లకు సంబంధించి 3,02,890 టన్నుల వరకు సీఎంఆర్ బకాయి పడ్డట్లు తెలుస్తుంది. నాలుగు మిల్లులు 10 కోట్ల రూపాయల నుంచి 20 కోట్ల రూపాయల బియ్యం బకాయి పడ్డట్లు సమాచారం మరో రెండు మిల్లులు సుమారు 100 కోట్ల విలువైన బియ్యం బకాయి పడ్డట్లు తెలుస్తుంది. గడువు సమీపిస్తుండడంతో మిల్లర్లపై అధికారులు ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతున్నారు. ఈ సారి మాత్రం సిఎం మరో విషయంలో మిల్లర్లను వదిలే పరిస్థితి కనిపించడం లేదు. జిల్లాలో 16 మంది మిల్లర్లు బకాయిలు చెల్లించకుండా మొండికేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. వీరిలో కొంతమంది మిల్లర్లు 2022-23 యాసంగితో పాటు 2023-24 వానాకాలనికి సంబంధించచి సీఎం ఆర్ ఇవ్వలేదు. వీరికి 2023-24 వేసంగి ధాన్యం కేటాయించలేదు. కోదాడకు చెందిన ఒక రైస్ మిల్లర్ పెద్ద మొత్తంలో బియ్యం ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకపోవడంతో పోలీస్ స్టేషన్లో సదరు మిల్లర్‌పై కేసు కూడా నమోదు చేశారు. రెవెన్యూ రికవరీ యక్ట్ ప్రయోగిస్తామని పౌరసరఫరాల శాఖ అధికారులు అన్నారు. తిరుమలగిరికి చెందిన ఒకరైస్ మిల్లర్ కూడా పెద్ద మొత్తంలో బియ్యం ఇవ్వకపోవడంతో కేసు పెట్టి జైలుకు పంపారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరి ప్రాంతానికి చెందిన మరో మూడు మిల్లులపై కేసులను నమోదు చేశారు. కేసలు పెట్టిన భయపడకుండా సీఎంఆర్ ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుండడంతో అధికారులు ఆలోచనలో పడ్డారు. ఈ నెల 30 తర్వాత సిఎంఆర్ ఇవ్వని మిల్లర్ల భరతం పట్టేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కొందరు మిల్లర్లపై కేసులు పెడితే కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని మిల్లర్లు ఎప్పుడో బహిరంగ మార్కెట్లో అమ్ముకున్నట్లు తెలుస్తుంది. అందుకే ప్రభుత్వానికి సీఎంఆర్ ఇవ్వకకుండా పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఎలాగైనా వారి నుండి బియ్యం రాబట్టేందుకు అధికారులు కంకణం కట్టుకున్నారు. మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం ఇచ్చే గడువు దగ్గర పడడంతో అధికారులు గోదాములను సిద్ధం చేశారు. అధికారులు కూడా మిల్లర్లకు ఎప్పటికప్పుడు సీఎంఆర్ గురించి సమాచారం ఇస్తున్నారు. సెలవు దినాల్లో కూడా మిల్లర్లు బియ్యం తెస్తే తీసుకోవాలని ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కానీ మిల్లర్లు బియ్యం తెచ్చే పరిస్థితులు కనిపించడం లేదు. పెద్ద మొత్తంలో బకాయి పడ్డ బియ్యాన్ని మిల్లర్ల నుండి వసూలు చేయడం అధికారులకు తలనొప్పిగా మారింది. ఈ నెల 30 నాటికి సిఎఆర్ ఇవ్వకపోతే మిల్లర్లపై కేసులు నమోదు చేయడంతో పాటు ముందు ముందు వారికి సీఎంఆర్ ఇవ్వకుండా పక్కన పెట్టేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. 2023-24 వవానాకాలం సీజనల్లో 61,500 మెట్రిక్ టన్నుల బియ్యం ఇచ్చారు. 78,190 మెట్రిక్ టన్నుల బియ్యం బకాయి ఉంది. యాసంగి సీజన్లో 22,000 మెట్రిక్ టన్నుల బియ్యం ఇవ్వగా 1,41,200 టన్నుల బియ్యం బకాయి ఉందది. ఈ నెల 30 లోపు సీఎంఆర్ ఇవ్వకపోతే మిల్లర్లపై కటిన చర్యలు చట్టపరంగా తీసుకునేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. సీఎంఆర్ విషయంలో ప్రభుత్వం కూడా సీరియస్‌గా తీసుకుంది. గడువు ఇస్తున్న కొద్ది మిల్లర్లు నిర్లక్ష్యం చేస్తుండడంతో ఈసారి మాత్రం ఉక్కుపాదం మోపేందుకు సిద్ధపడింది.

## చాకలి ఐలమ్మ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

ప్రభాతవార్త, సూర్యాపేట

చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుతో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి చాకలలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ ససాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని, భూమికోసం, భుక్తికోసం పోరాటం చేసిన మహానాయకురాలని ప్రజలు పడుతున్న ఇబ్బందులను వెట్టిచాకిరినిచూసి చలించిపోయారని, ప్రజలందరికి స్వేచ్ఛ కోసం, భూమి కోసం, విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని కలెక్టర్ కొనియాడారు. ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను త్యాగం చేసి రాబోవు తరానికి గొప్ప అభివృద్ధిని అందించి వారు అసువులు బాపరని కలెక్టర్ తెలిపారు. ప్రజలందరినీ ఐక్యం చేసి పోరాడుతూ దొరలపై విజయం సాధించిన చాకలి ఐలమ్మ అని ఆమె త్యాగాన్ని పోరాటపటిమని అందరికీ తెలిసేలా స్మరించుకోవాలని ఆయన అన్నారు. మహిళా పోరాట శక్తికి ప్రతీకగా ఐలమ్మ నిలిచారని, ఐలమ్మ చూపిన తెగువ, శౌర్యం, ధైర్యం ప్రతి ఒక్కరిలో ప్రేరణ కల్పించిందని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరం పునికిపుచ్చుకోవాలని, ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా పోరాటాలకు నియమని, దొరల నియంతృత్వ పాలన అంతమొందించడానికి వీరులను కన్న బిడ్డ ఈ నల్లగొండ అని ఆనాటి రజాకారులను, నైజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గడ్డ ఈ గడ్డ అని ఎమ్మెల్యే అన్నారు. భూమికోసం, భుక్తికోసం, పోరాడిన మహనీయులు, వారు చేసిన త్యాగాల వల్లనే మనం అన్ని రకాలుగా అనుభవిస్తున్నామని గుర్తు చేశారు. గడిలో గడ్డి మొలవాలి అని ధైర్యంగా ఎదురించిన మహిళ చాకలి ఐలమ్మ అని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మనందరం ముందు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు. నల్లగొండ జిల్లాలో దొరల పాలనకు ఎదురొడ్డి పోరాడిన సంఘటనను శాసనసభ్యులు ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాలకులు చాకలి ఐలమ్మ పోరాటాన్ని చేసిన త్యాగాన్ని మరిచారని రాష్ట్ర మంత్రివర్యులు ఎనుముల రేవంత్‌రెడ్డి మహిళలు, ప్రజలు విన్నపం మేరకు హైదరాబాదులోని కోటీలో ఉన్న మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీగా పేరు పెట్టారని పోరాట యోధురాలు పుట్టిన గడ్డ నల్గొండ జిల్లా అని దొరలపై పోరాడి గడిలను గడ గడలాడించిందని, బాంచన్‌నీ కాలుముక్త అన్న జనంచేత, బంధుకు పట్టించిందని, చదువు ఉంటేనే జ్ఞానం ఉంటుందని అక్కడే పోరాటం పుడుతుందని, నవ సమాజం కోసం పోరాడి గెలిచిన మహిళ చాకలి ఐలమ్మని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని త్యాగాలు చేసిన త్యాగమూర్తులను అసువులు బాపిన యోధులను స్మరిస్తూ జయంతి, వర్ధంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని తుంగతుర్తి శాసనసభ్యులు తెలిపారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని తుంగతుర్తి నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గత పాలకులు అందరిని కట్టడి చేసిపాలించారని ఇప్పుడు ప్రజారాజ్యం వచ్చిందని అందరూ సుఖ సంతోషాలతో ఉంటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి డిటిడిఓ శంకర్ ఎస్సీ అభివృద్ధి అధికారి లత, టీఎన్జీవోస్ సెక్రటరీ దున్న శ్యామ్, సట్టు నాగయ్య, చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చాకలి ఎస్సీ సాధన సమితి జిల్లా అధ్యక్షులు బి. ఉపేందర్, రజక సంఘం అధ్యక్షులు గుండారపు శ్రీను, రజక సంఘం అధ్యక్షులు మాచర్ల అచ్చయ్య, రజక ఎంప్లాయిస్ జిల్లా ప్రెసిడెంట్ రావుల కోటయ్య, ఏ చంద్రయ్య, ఏ పద్మ, కోదూరు నిర్మల, బుత్త రాజు శైలజ, జి. శివ, జై సైదులు ఎంప్లాయిస్ టౌన్ ప్రెసిడెంట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు బిస్కెట్లు ఇస్తామంటూ మోసం





**– 5 గురు నిందితుల అరెస్ట్**
**– రూ.7 లక్షల నగదు, రూ.3 లక్షల 80వేల నకిలీ కరెన్సీ స్వాధీనం**
**– ఒక ఆటో, 2 మోటార్‌బైక్‌లు, 9 సెల్‌ఫోన్లు సీజ్**
**– 3 నకిలీ బంగారు బిస్కెట్లు పట్టివేత**

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త**

తక్కువ ధరకే బంగారం బిస్కట్లు ఇస్తామంటూ మోసం చేసిన కేసులో 5 గురిని అరెస్ట్ చేసినట్లు కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి గురువారం సాయంత్రం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నోముల ప్రకాష్ అలియాస్ వెంకట్ వృత్తి టైల్స్ వ్యాపారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడుజిల్లా అనుపాలెం గ్రామంకు చెందిన కొమెర రత్తయ్య అలియాస్ తిరుపతిరెడ్డి వృత్తి తాపీ మేస్త్రీ, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం మోదుగుంట్ల గ్రామానికి చెందిన నోముల మత్స్యగిరి, వృత్తి టైల్స్ వ్యాపారం, ఆంధ్రప్రదేశ్ రా ష్ట్రం పల్నాడు జిల్లా బెల్లంకొండ గ్రామంకు చెందిన బత్తుల రేణు, వృత్తి ఆటో డ్రైవర్, అదే రాష్ట్రానికి చెందిన పల్నాడు జిల్లా బెల్లంకొండ గ్రామానికి చెందిన దేరంగుల కృష్ణవేణి, వృత్తి టిఫిన్ సెంటర్‌లు 5 గురు ఒక ముఠాగా ఏర్పడి నకిలీ బంగారు బిస్కట్లు ఆశ చూపి మోసం చేస్తూ అమాయకుల వద్ద నుంచి డబ్బులు కాజేయడం వృత్తిగా ఎంచుకున్నారని తెలిపారు. ఈ 5 గురు వ్యక్తులలో ఒకరైన నోముల ప్రకాష్ గతంలో మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గోపిరెడ్డి వెంకటరెడ్డిని పరిచయం చేసుకొని జగ్గయ్యపేటలో ఇంటి నిర్మాణం కోసం తవ్వకాలు చేస్తుండగా బంగారు బిస్కట్లు దొరికాయనిచెప్పి వాటిని తక్కువ ధరకు ఇసా ్తమని ఆశ చూపి ఈ క్రమంలో మఠంపల్లి మండలకేంద్రంలో సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్దకు వెంకటరెడ్డిని వెంట పెట్టుకొని తీసుకు వెళ్లి మరొక నిందితుడైన కొమెర రత్తయ య్ నుంచి నకిలీ బంగారం ఇస్తామని చెప్పి అతని వద్ద నుంచి రూ.7 లక్షలు తస్కరించగా ఈనెల 3వ తేదీన కేసు నమోదైందన్నారు. అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉండగా హుజూర్ నగర్ సిఐ జి.చరమందరాజు, మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు,గరిడేపల్లి ఎస్ఐ నరేష్, ఇతర పోలీస్‌లు టీంగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తున్న సమయంలో ఫేక్ అడ్రస్సులతో సిమ్‌లు మార్చి తప్పించుకు తిరుగుతున్నారని తెలిపారు. ఇదే క్రమంలో జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన మాతంగి శ్రీను అనే మరొక వ్యక్తిని ఇదే మాదిరిగా ట్రాప్‌చేసి అతనికి సైతం బంగారు బిస్కట్లుఇస్తామని మోసం చేసే క్రమం లో అతని వద్ద నుంచి రూ.10 వేలు తీసుకున్నా రన్నారు. అయితే ఈ విషయంలో మిగతా సొమ్ము ఇచ్చి బంగారం తీసుకుంటానని వారికి ఫోన్ చేస్తున్ న నిందితు లు స్పందించకపోవడంతో మాతంగి శ్రీను ఈనెల 24న హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఈ మోసం చేశారని ఫిర్యాదు చేయగా ఈనెల 26న మళ్లీ నిందితులు త మకు మిగతా పైకం ఇస్తే బంగారం ఇస్తామని చెప్పగా ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకు రావడంతో సిఐ చరమందరాజు ఆధ్వర్యంలోని పోలీస్ బృందం గు రువారం మఠంపల్లి రోడ్డులోని పెట్రోల్ బంక్ వద్దకు డబ్బులు తీసుకునేందుకు వచ్చిన ముగ్గురు నిందితులను మఫ్టీలో ఉండి పట్టుకున్నారని తెలిపారు.అదే మాదిరి గా నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు వారి టీం సభ్యులైన ఇద్దరు దేరింగుల కృష్ణవేణి, బత్తుల రేణులను కోదాడ పట్టణంలోని ఆర్‌కె.లాడ్జిలో ఉండగా పట్టుకొ ని అరెస్ట్ చేశామన్నారు. నిందితుల వద్ద నుంచి మొత్తం రూ.7 లక్షల నగదు, అలాగే రూ.3 లక్షల 80 వేల చిన్న పిల్లలు ఆడుకునే రూ.500ల నకిలీ కరెన్సీతోపాటు 3 నకిలీ బంగారు బిస్కట్లు, ఒక ఆటో, రెండు మోటార్ బైక్‌లు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి రిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. కేసులో చొరవ చూపి నిందితులను చాకచక్యంగా పట్టు కున్న సిఐ చరమందరాజు, ఎస్ఐలు జి.ముత్తయ్య,నరేష్, రామాంజనేయులు, ఏఎస్ఐ బలరాంరెడ్డి, సిబ్బందిని అభినంది స్తున్నా మని వీరికి ప్రశంసా పూరితమైన రివార్డు కోసం ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిఐ జి.చర మందరాజు, ఎస్ఐలు జి.ముత్తయ య్, నరేష్, రామాంజనేయులు, ఏఎస్ఐ బలరాంరెడ్డి, పిసిలు నాగరాజు, శంభయ్య తదితరులు

# ఎడమ కాల్వలో పడి గల్లంతైన మృతదేహం లభ్యం

**– మరొక మృతదేహం కోసం పోలీసుల గాలింపు**







**నిడమనూరు, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు కాలుజారి ఎడమ కాల్వలో పడి ఇద్దరు వ్యక్తులు బుధవారం గల్లంతు కాగా వీరిలో మేదరి శైలజ (28)' మృతదేహం త్రిపురారం మండలం కంపాసాగర్ బ్రిడ్జి వద్ద కాల్వలో గురువారం లభ్యమైంది. సాయి మృతదేహం కోసం గాలిస్తు న్నట్లు నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిపురారం మండలంలో కూరగాయల షాపు నడుపుతున్న వేమవరపు సాయి వద్ద ఇద్దరు వర్కర్లు మేదరి శైలజ, అవిరెండ్ల రమాదేవిలు పని చేస్తున్నారు. వేమవరపు సాయితో పాటు మేదరి శైలజ, అవిరెండ్ల రమాదేవి ముగ్గురు కలిసి బట్టలు ఉతకడానికి నిడమనూరు మండలం బొక్కమంతలపహాడ్‌లో ఎడమ కాల్వ వద్దకు వెళ్లి బట్టలు ఉతికారు. తిరిగి పైకి ఎక్కే క్రమంలో ఒకరి కాలుజారి కాల్వలో పడిపోయింది. అమెను కాపాడే ప్రయత్నంలో మిగిలిన ఇద్దరు కూడా కాల్వలో జారిపడిపోయారు. వీరిలో రమాదేవిని స్థానికులు కాపాడారు. మిగిలిన ఇద్దరు మేదరి శైలజ, వేమవరపు సాయి గల్లంతయ్యారు. వీరిలో మేదరి శైలజ మృతదేహం గురువారం త్రిపురారం మండలం కంపాసాగర్ బ్రిడ్జి వద్ద కాల్వలో లభ్యమైనట్లు నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు. మరో వ్యక్తి సాయి మృతదేహం కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## చౌటుప్పల్ నూతన ఎంఇఓగా గురువారావు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండల విద్యాధికారిగా ఎలికటె ్ట గురువారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎంఇఓగా బాధ్యతలు స్వీకరించిన గురువారావును ఆర్‌పిలు, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఆర్‌పిలు ఈశ్వర్, రామచంద్రు, సిఆర్‌పిలు పద్మజ, లక్ష్మీపతి, విజయలక్ష్మీ, వినోద, రాజేశ్వరీ, కిషోర్, పి.జ్యోతి, పవన్ కుమార్ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

# సంపులో పడి బాలుడు మృతి

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*



సంపులో పడి బాలుడు మృతి చెందిన ఘటన మున్సిపల్ కేంద్రంలో రాంనగర్ కాలనీలో చోటు చేసుకోవడం జరిగింది. స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పూర్నయ గ్రామం బీహార్ రాష్ట్రానికి చెందిన సంతోష్ ఉపాధి కోసం పోచంపల్లికి రావడం జరిగింది. గురువారం సాయంత్రం 4:30 గంటలకు ఇంటి సమీపంలో ఉన్న సంపులో పడిపోయాడు. అద్దె నివాసంలో ఉన్న అతని తల్లి నిద్రిస్తున్న సమయంలో సోదరితో ఆడుకుంటూ పంపులో పడి మరణించడం జరిగింది. పని ముగించుకొని ఇంటికి వచ్చిన సంతోష్ తమ్ముడు సంపులో పడిపోయాడని సంతోష్‌కు చెప్పగా అప్పటికే బాలుడు నీటిలో మునిగిపోయి ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించి మృతదేహాన్ని వెతికి తీశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా హాస్పటల్‌కి తరలించారు.

## బ్లాక్ మార్కెట్‌లో ఎన్‌టిఆర్ దేవర సినిమా టికెట్లు

*హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



నేడు విడుదలవుతున్న జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా బెనిఫిట్ షో టికెట్లను అభిమానుల ఆశను ఆసరా చేసుకొని హుజూర్‌నగర్ పట్టణంలోని సాయిబాబా థియేటర్ మేనేజర్ సురేష్ ఒక్కొక్క టికెట్‌ను రూ.350 నుంచి రూ.400లకు అమ్ముకుంటున్నారని సామాజిక ఉద్యమకారుడు కంటు నాగరాజు అన్నారు.టికెట్ల బ్లాక్ మార్కెట్ అమ్మకాలపై హుజూర్‌నగర్ తహసిల్దార్ నాగేందర్‌కు గురువారం ఫిర్యాదు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ థియేటర్ యాజమాన్యం కొత్త సినిమాలు వచ్చిన ప్రతిసారి ఇష్టం వచ్చినట్లుగా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా అధిక ధరకు టికెట్లు అమ్ముతున్నారని ఆరోపించారు. అధికారులు ఈ విషయంలో విచారించి సదరు మేనేజర్‌పై చర్య తీసుకోవాలని కోరారు.

## సిసి రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణాలు

*సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో జెడ్పీ నిధులు రూ.13 లోలతో సిసి రోడ్డు నిర్మాణాలు, అంగర్‌గ్రౌండ్ డ్రైనేజి కాలువల నిర్మాణాలను చేపట్టారు. ఈ పనులను గురువారం మాజీ జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షేక్ షబ్బీర్, గుత్తా శేఖర్‌రెడ్డి, వెల్లంకి చంద్రయ్య, పగిళ్ల యాదయ్య, సతీస్‌కుమార్, వేముల శంకర్‌రెడ్డి, చిలకరాజు రాజు, సుక్క స్వామి, కట్టెల రమ్య, బాలక్రిష్ణ, చెర్ల మహేష్, చెరుకు నరేష్, ఖాజా అంజయ్య, రాజేష్, రాజు, విజయ్, శంకరయ్య, యాదయ్య, సత్యనారాయణ, చిన్న బాబా, ఈశ్వర్, సాయి, ఎజాస్, రాజు, మల్లేశం, లింగస్వామి తదితరులున్నారు.


**IN THE COURT OF THE II ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**
**O.S.No. 176 of 2022**

Between:
**Pediripati Narsimlu Goud & Another. ...Plaintiff**
And
**P Ramaiah (No Lrs of P.Ramaiah) And 67 Others. ...Defendants**

To,
**56. Alluri Naresh Varma,** S/o. Alluri Venkata Ramaraju, aged about 49 years, Occ: Business, R/o. B-5, Anjanipuram, Gudimalkapuram, Nalgonda - 508 245.
**....Defendant No.56**

Whereas Plaintiffs filed the above suit against you for partition of agriculture land in Sy.No.48, 49, 50, 51, 57 and 60 total extent of Ac.06.22 gnts, situated at Kishanguda Village, Shamshabad Mandal, R.R.District and declare the your registered documents as null and void. The above suit is posted to **15-10-2024** for your appearance. You are hereby summoned to appear either in person or through your pleader with defense if any at 10.30 A.M., on the above said date before the Hon'ble Court, failing which the suit will be heard and determined exparte.

(BY ORDER OF THE HON'BLE COURT)

**T.B.B. KRISHNA MOHAN,**
**Advocate**
H.No.6-3-788, N.G.O's Colony, Vanasthalipuram, Hyderabad.70
**Counsel for the Plaintiff**


# ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**కోదాడ ప్రభాతవార్త:**

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడుదాం అని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్, సీనియర్ నాయకులు పైడిమర్రి సత్తిబాబులు అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా పట్టణం లోని మున్సిపాలిటీ ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తికోసం, హక్కుల కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఉద్యమించిన దీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలకు మోసపూరిత హామీలతో మాయమాటలతో పాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాడేందుకు బీఆర్ఎస్ నాయకులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేదర్ లలిత, పిట్టల భాగ్యమ్మ, ఎండి.ఇమ్రాన్ ఖాన్, కర్ల సుందర్ బాబు, సుంకర అభిధర్ నాయకుడు, కాసాని మల్లయ్య గౌడ్, చలిగంటి వెంకట్, చీమ శ్రీనివాసరావు, బచ్చలకూరి నాగరాజు, మాదాల ఉపేందర్ యాదవ్, షేక్ అబ్బు, షేక్ ఆరిఫ్, గొర్రె రాజేష్, షేక్ మజాహర్, కొక్కి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**-రజక సంఘం ఆధ్వర్యంలో**

తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణ రజక సంఘం నాయకులు పేర్కొన్నారు. పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ



ఎదురుగా ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ.. భుమికోసం, భుక్తి కోసం, పేద, బడుగు బలహీన వర్గాల కోసం దొరలపై, పెతందార్లపై ఆమె రాజీలేని పోరాటం చేశారని ఆమె సేవలను కొనియాడారు. రజక ఉద్యోగులు అందరికీ ఆన్ డ్యూటీ సౌకర్యం కల్పించాలని రజక ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి పొనుగోటి కోటయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య క్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు సట్టు ఎల్లయ్య, కార్యదర్శి నరేందర్, సట్టు నాగేశ్వరరావు, కోటయ్య, డిఎస్ స్వామి, పెద్దరాపు నాగేశ్వం రావు, పాపయ్య, రమణయ్య, బిక్షం, లింగయ్య, హనుమంతు, కిట్టయ్య, సింహాచలం, శేఖర్, రాధాకృష్ణ, ముస్తఫా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధన కృషి చేయాలి

**మునగాల ప్రభాతవార్త:**



చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి రవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఫ్లై ఓవర్ అండర్ పాస్ బ్రిడ్జి కింద తెలంగాణ రజక సేవ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిహెచ్.సీతారాం అధ్యక్షతన నిర్వహించిన జయంతి సభలో పలువురు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం గుండెల్లో నిదురపోయిన వీర వనిత చాకలి ఐలమ్మ అని, అమరుల ఆశయాల కోసం ఈనాటి యువతరం నడుము బిగించి ముందుకు సాగాలని, నేటి యువతరం ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాసర్ల బోస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉడుంకృష్ణ, సీపీఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి గడ్డం వినోద్, యువజన కాంగ్రెస్ నాయకులు కాసర్ల వెంకట్, రజక సంఘం గ్రామ అధ్యక్షుడు తంగేళ్ల నాగేశ్వరరావు, కార్యదర్శి పాపారావు, రజక సంఘం నాయకులు భూతరాజు వెంకన్న, తంగేళ్ల వెంకన్న, సందీప్, నాగరాజు, నవీన్, వీరబాబు, శ్రీనివాస్, వీరబాబు, వెంకన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరణ

**మునగాల ప్రభాతవార్త:**



మండల విద్యాశాఖ అధికారిగా నియామకమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిడతల వెంకటేశ్వర్లు గురువారం మండల కేంద్రంలోని స్థానిక మండల విద్యా వనరుల కేంద్రం ఎంఈఓ కార్యాలయం నందు బాధ్యతలు స్వీకిరంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల అనుసారం మండలంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల విద్య అవకాశాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని అన్నారు. మండలంలో అన్ని పాఠశాలలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని, పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో మెనూ ప్రకారం విద్యార్థులకు అందించేందుకు కృషి చేస్తూ ఎల్లప్పుడు పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం లక్ష్యానికి అనుగుణంగా మండల విద్యా రంగాన్ని తీర్చిదిద్దుతానని ఆయన తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓ వెంకటేశ్వర్లుని మండల పిఆర్టియు నాయకులు కలిసి అభినందనలు తెలియజేసి ఘనంగా పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు నాయకులు పప్పుల వీరబాబు, మేకల మధుబాబు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్‌లు కల్పించాలి

**నడిగూడెం,సెప్టెంబర్26,ప్రభాతవార్త :** చట్టసభల్లో దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని మండల దివ్యాంగుల సంఘం నాయకులు కోరారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయమై పలుసార్లు విన్నవించినట్లు పేర్కొన్నారు. చట్టసభల్లో దివ్యాంగులకు రిజర్వేషన్‌లు కల్పిస్తే రాజకీయంగా ఎదగడానికి అవకాశం ఉంటుందని అన్నారు. చదువు తెలివితేటలు ఉండి రిజర్వేషన్ సౌకర్యం లేకపోవడంతో చట్టసభల్లో ముందుకు వెళ్లలేని పరిస్తితి నెలకొందని అన్నారు. 5 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

## టైమ్ స్కేల్ అమలు చేయాలి

**నడిగూడెం,సెప్టెంబర్26,ప్రభాతవార్త :**

కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి వారి సర్వీసును క్రమబద్ధీకరించాలని మండల బీజేపీ అధ్యక్షుడు దున్న సతీష్ కోరారు. సంవత్సరాల తరబడి చాలీచాలని వేతనాలతో కాంట్రాక్ట్ పద్దతిపై వారు పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో పనిచేసే కాంట్రాక్ట్ టీచర్‌ల సర్వీసును క్రమబద్ధీకరించినందున కేజీబీవీలో పనిచేసే ఉపాధ్యాయులు కూడా మినిమ్ టైమ్ స్కేల్ అమలు చేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్నారనిఅన్నారు. ప్రభుత్వం స్పందించి సర్వీసును క్రమబద్ధీకరించడంతో మినిమ్ టైమ్ స్కేల్ ఇవ్వాలని కోరారు.

## సీసీ రోడ్డు నిర్మించాలని డిమాండ్

**నడిగూడెం,సెప్టెంబర్26,ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన నడిగూడెం ప్రధాన రహదారి నుంచి కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. వర్షం కురిస్తే రహదారి బురదమయంగా మారి నడిచివెళ్ళలేని పరిస్థితి నెలకొంది. గతంలో అధికారులకు విన్నవించగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు మాత్రం పది నెలలు కావస్తున్నా ప్రారంభించలేదు. గుంతలతో నిండి పాదాచారులు సైతం నడిచివెళ్ళలేని పరిస్థితి నెలకొంది. నిత్యం ఎంతో మంది పాఠశాలకు ప్రభుత్వ కార్యాలయాలకు సదరు రహదారి గుండా వెళ్ళి వస్తుంటారు. బురదమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఇబ్బందులు తీర్చాలని, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.




## చాకలి ఐలమ్మ ఆశయాలు ఆదర్శం కావాలి

**నడిగూడెం,సెప్టెంబర్26,ప్రభాతవార్త :**



స్థానిక సీపీయం కార్యాలయంలో రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర నాయకులు కొరట్ల శ్రీనివాస్, మాట్లాడుతూ .. ఐలమ్మ తన జీవితం అంతా పేద ప్రజలకు అంకితం చేసిందని అన్నారు. భూస్వాములపై దొరలపై రాజీలేని పోరాటాలు చేసిందన్నారు. ఆమె ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. పండించిన పంటను దొరలు దోచుకుపోవాలని చూస్తే ఎదిరించి పోరాడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరస్వామి, మల్లెల వెంకన్న, గుండు విజయరామారావు, శ్రీను, లింగరాజు, శ్రీరాములు, పాపయ్య, రాజశేఖర్, సురేష్, పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

**నడిగూడెం,సెప్టెంబర్26,ప్రభాతవార్త :**



చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని నేటి విద్యార్థులు ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్‌నాయక్ అన్నారు. గురువారం కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఐలమ్మ పోరాట పటిమను వివరించారు. ఈ కార్య క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు జానిపాషా, శ్రీధర్, కృష్ణ, మహేష్, వీరన్న, ఈశ్వర్, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, రజిత, ఉపేందర్, సుజాత, నగేష్, ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన అర్చకుని కుటుంబానికి అండగా

**కోదాడ ప్రభాతవార్త:**

పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అర్చకునిగా పనిచేస్తున్న సంతోష్ అకాల మృతి చెందడంతో అయ్యప్ప స్వామి భక్తులు అర్చకుని కుటుంబానికి అండగా నిలిచారు. పట్టణానికి చెందిన గురుస్వామి గరినే శ్రీనివాసరావు అయ్యప్ప భక్తులు ఆర్యవైశ్యులు మిత్రులందరి నుండి సేకరించిన రూ.41,500 నగదును గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇంకనూ ఎవరైనా ధన రూపంలో కానీ వస్తు రూపంలో కానీ సహకరించి అర్చకుని కుటుంబానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో గరినే కిరణ్మయి, జగిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడల వల్ల స్నేహపూరిత వాతావరణం నెలకొంటుంది

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 26:*



క్రీడల వల్ల విద్యార్థుల మధ్య స్నేహపూరిత వాతావరణం ఏర్పడుతుందని అనుముల మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి అన్నారు. భగత్‌సింగ్ జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈసందర్భంగా కబడ్డీ పోటీల్లో బాలుర పాఠశాల స్థాయిలో మొదటి బహుమతి తిరుమలగిరి జెడ్‌పీహెచ్‌ఎస్, రెండవ బహుమతి మైనార్టీ గురుకుల నిడమనూరు, బాలికల విభాగంలో ప్రథమ బహుమతి బీసీ గురుకుల తుమ్మడం, రెండవ బహుమతి కేజీబీవీ హాలియా పాఠశాలలు గెలుచుకున్నాయి. ేగ గెలుపొందిన వారికి బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, కందుకూరి కోటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అకారపు నరేష్, షరీఫ్, జగదీష్, కోరే రమేష్, పీడీ వెంకట్‌రాంరెడ్డి, పీఈటీలు రమేష్, పరమేస్, నరేష్, రాము, చంద్రం, కోటి, సురేష్, గిరి, ముత్తు, చందు, వర్షిత్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వీరనారి ఐలమ్మ

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 26:*



అణగారిని సంబండ వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాలకి ఐలమ్మ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ యాదగిరి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు యాదయ్య, మాధవి, డాక్టర్ కాంతయ్య, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో:** హాలియాలోని సుందరయ్య భవన్‌లో ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఐలమ్మ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్, కోరే రమేష్, జానీ, వర్షిత్, మల్లయ్య, వెంకన్న, సైదయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 26:** స్వచ్ఛత హిసేవ కార్యక్రమంలో భాగంగా హాలియా మున్సిపాలిటీలోని శ్లోక పాఠశాల విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపాలిటీ కమీషనర్ రామదుర్గారెడ్డి, పాఠశాల చైర్మర్ కుక్కడాల అంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు తమ ఇంటిని, ఇంటి పరిసరాలను, స్కూల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, విరివిగా మొక్కలు నాటుటకు పాడు పడాలన్నారు. అదే విధంగా తడి చెత్తను, పొడి చెత్తను వేరు చేయు విధానం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు పాఠశాలలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో మేనేజర్ రషీద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డు అఫీసర్లు సైదులు, శ్రీరాములు, ఉపాధ్యాయులు, మున్సిపాల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## జిఓ 25ను విరమించుకోవాలి

*బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య తగ్గిస్తే విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రభుత్వం జిఓ నెం.25ను వెంటనే ఉప సంహరించుకోవాలని బిఆర్ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ డిమాండ్ చేశారు. గురుంరం స్థానిక డిప్యూటీ తహశీల్దార్ భరత్‌కు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిఓ 25ను తీసుకువచ్చి ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ మొదలు పెట్టిందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఈ విషయంపై స్పందించి వెంటనే జిఓను ఉప సంహరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి నాయకులు ఎండి.మున్నా, కడం కిరణ్, శెట్టి నరేష్ యాదవ్, బానోతు నరేష్ నాయక్, బానోతు స్వామి నాయక్, ములగరం మల్లేశం, గుంటిమీది శివ తదితరులున్నారు.



## గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కాంగ్రెస్ నాయకుల వినతి

*బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిస్కరించాలని కోరుతూ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి మాజీ సర్పంచు బెజ్జంకి సురేందర్‌రెడ్డి, దూడల మధు, నాయకులు మైలారం మహేష్, బెజ్జంకి అమరేందర్‌రెడ్డి, అరుముళ్ల రాజు, మొరిగాడి బాలనర్సింహాగౌడ్, మొరిగాడి భానుగౌడ్ తదితరులు వినతిపత్రం అందజేశారు.

## చెత్త సేకరణ ఆటోలను సద్వినియోగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



నివాస ప్రాంతాల్లోని చెత్తను ఇంటి పరిసరాల్లో వేయకుండా చెత్త సేకరణ ఆటోకు అందించేలా ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా గురువారం మున్సిపాలిటీకి చెందిన మహిళా సంఘాల ఆర్‌పిలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం కార్యాలయం ముందు వారిచేత ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆటోలను సద్వినియోగం చేసుకునేలా ప్రతి మహిళకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ఆయన ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బండమీది మల్లేశం, సుల్తాన్ రాజు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, బొబ్బిళ్ల మురళి, డా॥సుమన్ కల్యాణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ రత్తు నాయక్ ఇకలేరు

**సంస్థాన్‌నారాయణపురం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** సంస్థాన్ నారాయణపురం మండలం వాచ్యతండా సీనియర్ ప్రభుత్వ రేషన్ డీలర్ వాంకుతోడు రత్తు నాయక్ (80) మృతి చెందాడు. గుడిమల్కాపురం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురి కాగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా మృతి చెందాడు. కాగా గత 40 ఏళ్లుగా ప్రభుత్వ రేషన్ డీలర్‌గా ఆయన అందించగా ఒక్క సారిగా రత్తు రోడ్డు ప్రమాదానికి గురైనట్లు తెలుసుకున్న తండా వాసులు ఒక్క సారిగా కన్నీటి పర్యంతమయ్యారు. ఈ మేరకు పోలీసులు కేసు ధర్యాప్తు జరుపుతున్నారు.

## గుంతల మయంగా మారిన వలిగొండ రోడ్డు..

### గోతులను పూడ్చాలని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డికు విన్నవించిన కేపిఆర్ కాలనీ వాసులు



**చౌటుప్పల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారి నుంచి వలిగొండకు వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారి ప్రమాదాలకు నిలయంగా మారిందని, తక్షణం రోడ్డులో ఏర్పడిన గుంతలను పూడ్చివేసి రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరుతూ కళ్లెం పెంటారెడ్డి నగర్ అసోసియేషన్ ప్రతినిధులు గురువారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ సలహాదారులు దర్శనపు యాదయ్యలు రహదారిలో ఇటీవల ఏర్పడిన గోతుల మూలంగా జరిగిన ప్రమాదాలను వివరించారు. అదే విధంగా వలిగొండ క్రాస్ రోడ్డు, తంగడపల్లి చౌరస్తాల్లో విద్యా సంస్థల సమయాల్లో ట్రాఫిక్ సిబ్బంది ఉండటం లేదని, దీంతో రహదారి దాటే సమయంలో తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, ఆ సమయాల్లో ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేసి రోడ్డు దాటేలా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలని వారు కోరారు. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు తక్షణం చర్యలు తీసుకుని గోతులను పూడ్చివేయాలని, ట్రాఫిక్ పోలీసులను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## ముగిసిన డివిజన్ స్థాయి క్రీడా పోటీలు

...విజేతలకు షీల్డ్ అందజేత
..పాఠశాల బలోపేతానికి కృషి చేస్తా
..ఎమ్మెల్యే బాలు నాయక్



**చింతపల్లి,26సెప్టెంబర్,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుర్మేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన దేవరకొండ డివిజన్ స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు గురువారం నాటికి విజయవంతంగా ముగిసాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ హాజరై క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు షీల్డ్‌లను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని,కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలన్నదే తమ అభిమతం అని అన్నారు. క్రీడల్లో తెలంగాణ ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని , సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,కలలను సాకారం చేసుకోవాలని సూచించారు.పాఠశాలలో నెలకొన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మిగతా సదుపాయాల కల్పనకు సంబందిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందకు కృషి చేస్తామన్నారు.తొలుత పాఠశాల సిబ్బంది ఎమ్మెల్యే బాలు నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు పవన్‌కుమార్, మాజి జెడ్పీటిసి హరి నాయక్, డి.సంజీవరెడ్డి ,మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, ఎరుకల వెంకటయ్యగౌడ్, యాదిగౌడ్,, కాయితీ జితేందర్‌రెడ్డి,దాసరి శ్రీనివాస్‌యాదవ్, వెంకట్ నర్సింహారెడ్డి, రుద్రమదేవి నరేంద్రప్రసాద్, అంగిరేకుల గోవర్ధన్, ఉప్పు శ్రీశైలం,మాజి సరనపంచ్ గౌని జంగయనయ, చిక్కొండ సాయిరాం, అనంతుల వెంకటయ్య, కురమేటి రామకృష్ణ,నల్లగొండజిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరీ సౌజన్య,అమ్మ ఆదర్శపాఠశాల కమిటీ చైర్మన్ మంగమ్మ, అండేకార్ అశోక్, పాఠశాల ప్రధానోపాద్యాయులు, ఉపాద్యాయిని, ఉపాద్యాయులు, పలువురు రాజకీయ నాయకులు,ప్రజా ప్రతినిధులు, పిడిలు,పీఈటిలు, విద్యార్థులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# చండూరులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలన

..ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

**చండూరు,26సెప్టెంబర్,ప్రభాతవార్త:**చండూరు మున్సిపాలిటీలో జరుగుతున్న రోడ్డు వెడల్పు పనులను గురువారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పరిశీలించారు. మున్సిపాలిటీలో కలియ తిరుగుతూ వర్షపు నీటి నాలాలను,మురుగునీటి నాలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా నాలాలు ఆక్రమణకు గురవుతున్నాయని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు రావడంతో ఆయన స్పందిస్తూ చండూరు మున్సిపాలిటీలో ప్రభుత్వ భూమి ఇంచుకూడా ఆక్రమించినా వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రభుత్వ భూములను కాపాడడానికి టాస్క్‌ఫోర్స్ టీం ఏర్పాటు చేస్తామని తెలిపారు. చండూరు మున్సిపాలిటీలో రోడ్డు వెడల్పు పనులను పరిశీలించి ఖచ్చితంగా రోడ్డు సెంటర్ పాయింటునుంచి అటు 50 ఇటు 50 ఫీట్లవరకు రోడ్డు విస్తరణ నిర్మాణం చేపట్టాల్సిందేనని క్లారిటీ ఇచ్చారు. మురుగునీరు ,వర్షపు నీరు కలువకుండా వేరువేరుగా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని, భవిష్యత్తులో పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం ఉండాలని అధికారులకు సూచించారు. చండూరు పట్టణంలో అటు చివర నుండి అంగడిపేట హెచ్‌పి బంక్‌నుండి ఇటు చివరివరకు నల్లగొండ రోడ్డుకు గల చండూరు భారత్ పెట్రోల్ బంక్ రోడ్డు వెడల్పులో భాగంగా నిర్మిస్తున్న డ్రైనేజి కాలువలను పరిశీలించారు. వర్షపునీరు సాఫీగా వెళ్లడానికి అవసరమైతే అండర్ గ్రౌండ్ నాళాలు నిర్మించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పనులలో నాణ్యతలో తేడాలు ఉండొద్దని,జాప్యాన్ని కూడా సహించబోమని అధికారులకు , కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ సందర్భంగా



చండూరు పట్టణ మండల నాయకులకు పనుల నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీ లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోరిమి ఓంకారం, పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్నయాదవ్, మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ కోడి శ్రీనివాసులు, మాజి సర్పంచ్ కల్మికొండ పారిజాత జనార్ధన్,అంగడిపేట మాజి సర్పంచ్ నల్లగంటి మల్లేశం, గొల్లగూడెం మాజి సర్పంచ్ సాపిడి రాములు, భూతరాజు దశరథ, కల్లెట్ల మారయ్య, మోగుదాల దశరథ, భీమనపల్లి శేఖర్, బోడ వెంకటేశం, అయితరాజు మల్లేశం, మణిపాల్‌రెడ్డి, బురకల ఎలక్షన్, తదితరులు పాల్గొన్నారు.

# అలుపెరని పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ



...నెల్లికంటి సత్యం

**మునుగోడు,26సెప్టెంబర్,ప్రభాతవార్త:** నిజాం కాలంలో భూస్వాముల ఆగడాలు,వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా రజాకార్ల నిరంకుశ పాలనకు స్వస్తి పలికేందుకు భూమికోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ అని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గరువారం మునుగోడు మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు రజాకార్ల అరాచకాలకు చరమగీతం పాడిందని,తెలంగాణ సాయుధ పోరాటంలో ముందుబాగాన నిలిచి వేలాది ఎకరాల భూమి పంపకంలో ఐలమ్మ పోరాటం గొప్పదని,అందుకు నేటి ప్రభుత్వాలు ఆమె జయంతి,వర్ధంతులను నిర్వహించడం నిదర్శనమన్నారు. ప్రతి ఒక్కరూ ఐలమ్మ స్ఫూర్తితో పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం నియోజకవర్గ నాయకులు రేవల్లి అంజయ్య బాతరాజు సత్తయ్య, ఒట్టికోటి నరసింహ,రేవల్లి సైదులు,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గురుజ రామచంద్రం,ఏవైఎఫ్ జిల్లా కార్యదర్శి చాపల శ్రీను, లింగయ్య, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# కుల గణన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

...బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

**మర్రిగూడ,26సెప్టెంబర్,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు బిసి కుల గణన తర్వాతనే నిర్వహించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుల గణను చేపట్టే ప్రక్రియను వేగవంతం చేసి బిసి రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచిన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని గత 6 నెలలుగా ఏకధాటిగా రాష్ట్ర వ్యాప్తంగా దీనిపై ఉధ్యమించడం జరిగిందని చివరకు 25న బుధవారం చలో హైద్రాబాద్ పిలుపు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి సంఘాలతో చర్చలు జరిపి కులగణన అంశంపై ప్రభుత్వం సానుకూల వైఖరి తెలియజేసిందని ,500 సంఘాల ప్రతినిధులతో ,మేధావులతో జరిపిన కులగణన ప్రక్రియ టిపిసిసి అధ్యక్షుడు మహేష్



కుమార్‌గౌడ్‌తో తెలంగాణ ముఖ్యమంనరతి రేవంత్‌రెడ్డి కుల గణన అంశంపై చర్చించి ఈ ప్రక్రియ చేపట్టిన తరువాతనే స్థానిక ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారని కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన డిక్లరేషన్‌కు కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం ఉందని అన్నారని తెలిపారు.కులగణన ప్రక్రియను వేగవంతంగా చేపట్టి స్థానిక ఎన్నికలు నిర్వహించాలని శ్రీనివాస్‌గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య,నక్క శ్రీనివాసులు, పగిళ్ల సత్యనారాయణ, ఎలిమినేటి సత్తిరెడ్డి, జాజుల భాస్కం గౌడ్, పాలకూరి కిరణ్,అంజయ్య, సిరిపంగి శ్రీనివాస్,పాల్గొన్నారు.

# అధికారి బర్త్‌డే దావత్...
# ఫుల్‌జోష్‌లో ఉపాధిసిబ్బంది..

...కార్యాలయంలో ఖాళీ కుర్చీలు,వెనుదిరిగిన రైతులు

..పై అధికారుల అనుమతి లేకుండా మూకుమ్మడిగా విధులకు గైర్హాజరు

**మునుగోడు,26సెప్టెంబర్,ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని ఉపాధిహామీ పథకం సిబ్బంది గురువారం మూకుమ్మడిగా కార్యాలయంలోని విధులకు హాజరు కాకపోవడంపట్ల పలు విమర్శలకు దారి తీసిన ఘటన వెలుగులోకి వచ్చింది.ఇట్టి విషయంపై ఆరా తీయగా అందులో ఉపాధిహామీ మండల అధికారి బర్త్‌డే సందర్భంగా నియోజకవరనగ కేంద్రంలోని ఓ ప్రముఖ పుణ్యక్షేత్రంవద్ద బర్త్‌డే దావత్ చేసి ఫుల్ జోష్‌లో ఉన్నట్లుగా విశ్వసనీయ సమాచారం.సిబ్బంది అంతా ఒకే రోజు ముక్కుమ్మడిగా కార్యాలయానికి హాజరు కాకపోడంవల్ల కంప్యూటర్ రూం,రికార్డురూం,సిబ్బంది రూం పూర్తిగా ఖాళీ కుర్చీలతో దర్శనం ఇవ్వడంతో పలువురు అధికారులు అవాక్కయ్యారు. మండల అభివృద్ధి అధికారి సెలవు పెట్టడంతో అడ్డు అదుపు లేకుండా ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది.సిబ్బంది అందరూ ఒకేసారి లేకపోవడంతో కార్యాలయానికి వచ్చిన వివిద గ్రామాల రైతులు సాయంత్రం కార్యాలయం ముగిసేవరకు వేచి చూసి నిరాశతో వెనుదిరగడం గమనార్హం.



# ఘనంగా ఐలమ్మ జయంతి వేడుకలు

మర్రిగూడ,26సెప్టెంబర్,ప్రభాతవార్త:



భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మఅని బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆమె విగ్రహప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజి నల్లగొండ జిల్లా ఫైనాన్స్ కమిటి మెంబర్ ,జెడ్పీటిసి పాశం సురేందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ 129వ జయవంతి

మర్రిగూడ,26సెప్టెంబర్,ప్రభాతవార్త:



వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా గురువారం మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సూప రిండెంట్ ఎస్‌డి యాకూబ్,పార్వతి ,యశోధర, వివేక్, భూషణ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

చండూరు రూరల్,26సెప్టెంబర్,ప్రభాతవార్త:



తెలంగాణ ఉధ్యమకారిణి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా చండూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను కొనియాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరీ విముక్తికోసం పోరాడి తెలంగాణ విముక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వి.నరసింహ,సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచారి, జూనియర్ అసిస్టెంట్ కె.కళ్యాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడివో ఆఫీస్ సిబ్బంది ,వ్యవసాయ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి

*నకిరేకల్ 26 ప్రభాతవార్త*

నిజాం ఆరాచకం క్రూర భూస్వామ్యం మూకుమ్మడిగా రాజ్యమేలిన గత శతాబ్ధంలో ఒక నిమ్నకుల మహిళగా శౌర్యప్రతాపాలను ప్రదర్శించి తన భూమిని కాపాడుకోవడంతో పాటు నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరచారి చాకలి ఐలమ్మ ఆశయాలను యువత అందిపుచ్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు డా.బెల్లి యాదయ్య అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రధానాచార్యులు మాట్లాడారు. చాకలి ఐలమ్మ వీరోచిత పోరాటం తెలంగాణ విమోచనోద్యమంలో ఒక అపురూప ఘట్టం అని ఆకలి దారిద్ర్యం అణిచివేతలు వేధిస్తున్న మొక్కవోని ధైర్యంతో విసునూరు దొరను ఎదిరించి తెలంగాణ మట్టి మనుషుల చైతన్యాన్ని చాటిన మహోన్నత స్త్రీ మూర్తి ఐలమ్మ అని అట్టడుగు మహిళల శ్రమశక్తిని నైపుణ్యాలను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ పేరును తెలంగాణ మహిళ విశ్వ విద్యాలయానికి పెట్టడం సముచితమని డా.బెల్లి యాదయ్య అన్నారు. సబ్బండ వర్గాల యువతులు మహిళలు ఐలమ్మ స్ఫూర్తితో విద్య ఉపాధి రంగాల్లో అభివృద్ధిని సాధిస్తూనే సామాజికంగా రాజకీయంగా తమకు తలెత్తే ప్రతి ఆటంకంలోను



ధైర్యంగా పోరాడడమే ఐలమ్మకు అసలైన నివాళి అని నాడు జనగామ తాలుకాలో ఐలమ్మకు మద్దతుగా నిలిచిన కమ్యూనిస్టు యోధుల సమరశీలతను అధ్యాపకులు విద్యార్థులకు గుర్తు చేశారు. సభా కార్యక్రమానికి అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ హరిత వ్యవహరించగా అధ్యాపకులు నాగు శ్రీనివాస్, శ్రీనివాసచారి, శంకర్, నర్సింహచారి, శివశంకర్, శ్రీను, ఉపేందర్, సతీష్, కార్యాలయ సిబ్బంది సయ్యద్, కార్తిక్, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఉచిత కంటి శిబిరం నిర్వహించిన లయన్స్ క్లబ్, నవ్య క్లబ్

*నకిరేకల్ 26 ప్రభాతవార్త*



నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో డయాబెటిస్ మరియు బిపి క్యాంపు నిర్వహించారు. ఆ క్యాంపుకు డాక్టర్ ఆర్.వీరబ్రహ్మం హాజరై పరీక్షలు చేసి వారికి మందులు పంపిణీ చేశారు. సూర్యాపేట లయన్స్ క్లబ్ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించి 120 మందికి పరీక్ష చేసి 32 మందిని కంటి ఆపరేషన్లపై నిర్ణయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రప్రసాద్, సూర్యాపేట కంటి వైద్య బృందం పవన్ టీం ఈ కార్యక్రమానికి సహకరించిన లయన్స్ మెంబర్స్, విజయ్ విట్టల్ రావు కంటి అద్దాలను పంపిణీ చేశారు. కంటి డ్రాప్స్‌ను దుస్స సత్యనారాయణ ఇవ్వడం జరిగింది. సూర్యాపేట కంటి ఆసుపత్రి నందు మంగళవారం నాడు కంటి ఆపరేషన్లు 32 మందికి చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రావు, యాదగిరిరెడ్డి, రఘునమ్మ, నవ్య అధ్యక్షులు రమాదేవి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్‌రావు, సెక్రటరీ సూర్యచంద్రరావు, మునీందర్‌రావు, లింగరావు, నారాయణ, లయన్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ రామ్మోహన్‌రావు, పాల్గోని విజయవంతం చేశారు.

## సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక ఐలమ్మ

రజక సంఘం నాయకుడు రుద్రారపు లక్ష్మణ్



**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** హక్కుల సాధన కోసం న్యాయస్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామికవాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల (చాకలి) ఐలమ్మ అని రజక సంఘం నాయకుడు రుద్రారపు లక్ష్మణ్ కొనియాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చిట్యాల మండలంలోని చిన్న కాపర్తి గ్రామంలో గురువారం రాత్రి రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఐలమ్మ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఆసంఘం నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి మహిళా ఆమె పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తి నిచ్చిన వీరనారి అని అభివర్ణించారు. సాయుధ పోరాటంలో ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఐలమ్మ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా పేరు పెట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు రుద్రారపు శంకరయ్య, కారోబార్ రుద్రారపు వెంకన్న, గోరుగంటి శ్రీను, రుద్రారపు బిక్షం, రుద్రారపు వెంకన్న, రుద్రారపు శివ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు

*చిట్యాల రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:*



పోషణ మాసంలో భాగంగా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల బాలికలకు గురువారం హిమోగ్లోబిన్ రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత రక్తహీనత వలన కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. బాలికలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, గీత, ఏఎన్ఎం, హెచ్ఎం, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



**కేతేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ వీరనారి చాకలి అయిలమ్మ వర్ధంతిని కేతేపల్లి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొరలను, రజాకార్లను వెట్టిచాకిరి విముక్తి కోసం, భూమి కోసం, భుక్తి కోసం ఎదిరించిన గొప్ప మహిళ చాకలి అయిలమ్మ అని అన్నారు. ఆమె ఆశయాలకనుగుణంగా నేటి యువత నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జటంగి వెంకటనర్సయ్య, కూట పుల్లయ్య, ప్రభావతి, సిహెచ్. మారయ్య, చందా రామమూర్తి, సిహెచ్ అంద్రయ్య, రజక సంఘం ప్రతినిధులు, వి. సైదులు, మధుభాషిణి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## లింగయ్య చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి నివాళి

**చిట్యాల రూరల్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఐతరాజు లింగయ్య ఇటీవల మృతి చెందాడు. గురువారం కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మకు నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి హాజరై లింగయ్య చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ సర్పంచి సుంకరి యాదగిరి, మాజీ ఎంపిటిసి సభ్యుడు పెద్దబోయిన సత్తయ్య యాదవ్, నర్సింహ, గ్రామశాఖ అధ్యక్షుడు ఉయ్యాల నాగరాజు గౌడ్, నాయకులు ఆడెపు భిక్షం, సుంకరబోయిన నరసింహ తదితరులు ఉన్నారు.



## ఆపన్నులను ఆదుకోవాలి : చందా రామమూర్తి

**కేతేపల్లి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారికి ఆర్థికంగా వున్నవారు తగిన విధంగా సహాయం చేసి ఆదుకోవాలని కేతేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చందారామమూర్తి అన్నారు. కేతేపల్లి మండలం కొర్లపాడ్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఎడ్ల సైదులు కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకులు, కూరగాయలు అందిస్తూ ఆయన మాట్లాడారు. కొర్లపాడ్ గ్రామస్తులు బి. అంజయ్య, ఏ. హనోక్ మాట్లాడుతూ తమ గ్రామస్తులంతా కలిసి సైదులు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించామని, సైదులు కేవలం ద్రవ ఆహారం మాత్రమే తీసుకుంటున్నాడని, మందులకు కూడా స్తోమత లేదని కావున దాతలు ముందుకు వచ్చి సైదులు కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు.

## చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే

*నకిరేకల్ 26 ప్రభాతవార్త*



చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడలాడించిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగించాలని అన్నారు. నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను గోసపెట్టారని ఈ పరిస్థితులలో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జాన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోఠిలోని మహిళ విశ్వ విద్యాలయానికి వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం జరిగిందని అదేవిదంగా చాకలి ఐలమ్మ మనమరాలు శ్వేతను రాష్ట్ర మహిళ కమిషన్ సభ్యురాలిగా నియమించి గౌరవించడం జరిగిందని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మా ప్రజాపాలన కొనసాగిస్తామని అన్నారు.

# వరదలకు నష్టపోయిన వారికి పరిహారం అందించాలి

## - సిపిఐ రైతు సంఘం డిమాండ్

*నేరేడుచర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన వర్షాలకు వరదలకు నష్టపోయిన వారికి పరిహారం అందించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. గురువారం ఆయన నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం వినతిపత్రం అందజేసిన సందర్భంగా మాట్లాడుతూ వరదల్లో నష్టపోయిన రైతాంగానికిఎకరానికి రూ .30 వేలు నష్ట పరిహారం అందించాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్ల నిర్మాణానికి రూ.50 వేలు కేటాయించాలని, ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్న వారికి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని, అనేకమంది పాడి పశువులను, గొర్రెలను, మేకలను కోల్పొయారని వారందరికీ నష్ట పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన




సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, ఏ ఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, మహిళ సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, ఏఐఎస్ఎఫ్ నా యకుడు కొమర్రాజు వెంకట్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కొండా అంజయ్య, అంబటి అంజి, పద్మ, వెంకటమ ్మ పాల్గొన్నారు.

# ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపాలన కొనసాగిస్తాం

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

వీరనారి, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి(చిట్యాల) ఐలమ్మ స్ఫూర్తితో ప్రజాపాలన కొనసాగి స్తామనిమిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. అమె 129వ జయంతి సందర్భంగా గురువారం పట్టణ ంలోని హనుమాన్‌పేట చేరస్తాలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరశం, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరి విముక్తి కొరకు రజాకార్లను , దేశ్‌ముఖ్‌ల అగడాలపై వీరోచితంగా పోరాడి పేదలకు అండగా నిలిచి దీరవనిత అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్





కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, 25వ వార్డు ఇంచార్జిగోదాల జానకీరామ్‌రెడ్డి, రజక సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి దుర్గయ్య, బాసాని గిరి, మాజీ ఎంపిటిసిలపోరం జిల్లా ప్రధానకార్యదర్శి బెజ్జం సాయి, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ, నకిరేకల్ ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్), వేముల వీరేశం,డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, డిలిగేట్ చిరుమర్రి కృష్ణయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులుతో కలిసి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మొండికత్తి లింగన్న అధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా అమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అయన మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ఎస్సీ,ఎస్టీ, బిసి,మైనార్టీలంతా ఐక్యతతోపోరాటం చేసి హక్కులు సాధించుకోవాలన్నారు. అయన వెంట పెద్ది శ్రీనివాస్‌గౌడ్, బిసి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులుపోగుల సైదులుగౌడ్, నాగభూషణంలున్నారు. అదే విధంగా పట్టణంలోని 6వ వార్డులో చాకలి ఐలమ్మ 129వ జయంతిని ఘనంగా నిర్వహించిఅమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటకృష్ణ, రజక సంఘంసీనియర్ నాయకులు పాతనబోయిన వెంకటయ్య, రజక సంఘం అధ్యక్షులు పిచ్చయ్య, రాచూరి బిక్షం, వడ్డెబోయిన సురేష్, వట్టికూటి శ్రీనివాస్, కొమరాజు నాగరాజు, చంద్రయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా భారతీయ జనతా పార్టీ అధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా అమె విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులుసాధినేని శ్రీనివాస్‌రావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, పెద్దబోయిన వెంకటరమణ, రాజు, బంటు సైదులు, పురుషోత్తంరెడ్డి, సీతారాంరెడ్డి, శంకర్, అజయ్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా తెలంగాణ బిసి సంఘం అధ్వర్యంలోజయంతి ఉత్స వాలు నిర్వహించి అమె విగ్రహానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ నిర్మాణ కమిటి అధ్యక్షులు పూసపాటిరమేష్, ప్రధానకార్యదర్శి తవిడబోయిన సైదులుగంగపుత్ర, డాక్టర్ జాడి రాజు,ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య, నాయకులు వుప్పాల సత్యం, మారం శ్రీనివాస్, డాక్టర్ రాజు, వస్కుల మట్టయ్య, శ్రీను, అక్బర్‌పాషా,యల్లయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*

వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అన్నారు. గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా, భూమి, భుక్తి కోసం చేసిన పోరాటాలను గుర్తుచేస్తూ వారి ఆశయాలను మనం పూర్తిగా సాధించేందుకు కృషి చేయాలని, తద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడినట్లు అవుతుందని అన్నారు. వారి పోరాటాలు, ఆశయాలు అందరికీ తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వివిధ సంఘాల ప్రతినిధులు వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు, పోరాటం కోసం వారు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ జయంతి వేడుకల్లో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి యాదయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.



# రెండోస్థానంలో మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*



పిటిషన్ మేనేజ్మెంట్‌లో మిర్యాలగూడ టూటౌన్ పోలీస్‌స్టేషన్ రాష్ట్రస్థాయిలో రెండోస్థానంలో నిలిచింది. పిటిషన్, మేనేజ్మెంట్, ఎంక్వాయిరీ అఫీసర్‌గాస్టేషన్ ఎస్ఐ రాంబాబు ఉత్తమ సేవలు గుర్తించిన పోలీస్‌శాఖ తెలంగాణ డిజిపి జితేందర్ చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందజేసింది.సత్వర వేగవంతం అయిన సేవలు అందించి గుర్తింపు పొందిన ఎస్ఐ రాంబాబును గురువారం జిల్లా ఎస్‌పి శరత్‌చంద్రపవార్ అభినందనలు తెలిపారు. కేసుల దర్యాప్తు పిటిషన్ మేనేజ్మెంట్ విభాగంలో అత్యుత్తమ పనితీరు కనబరుస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలుసత్వరమే పరిష్కరిస్తూ ఉత్తమ సేవలు అందించిన మిర్యాలగూడ 2టౌన్ పోలీస్‌స్టేషన్ రెండో స్థానంలో నిలిచింది.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక భద్రత చర్యలు తీసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*



రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. రోడ్ల అభివృద్ధికి సూచికలని, అలాంటి రోడ్ల మీద ప్రమాదాల నివారణ, ప్రమాదాల తగ్గింపుకు అన్ని రకాల భద్రతా చర్యలను తీసుకోవాలని, కమిటీలో ఉన్న శాఖలు సమన్వయంతో పని చేయాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చూడడం, ప్రమాదాలు జరిగే ముఖ్య ప్రదేశాలలో ప్రమాద సూచికలు, మూలమలుపుల వద్ద స్పీడ్ లిమిట్స్ సూచికలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. ప్రతి నెలా రోడ్డు భద్రతా చర్యలపై జరిగిన పురోగతి సమీక్షించడం జరుగుతుందన్నారు. పాఠశాలల వద్ద ప్రత్యేకమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎయిమ్స్ వద్ద వెహికల్ అండర్ పాస్ కొరకు డిపిఆర్ వెంటనే రూపొందించాలని, అనంతరం టెండర్ దశకు వెళ్లాలని తెలిపారు. కొంమడుగు దగ్గర అండర్ పాస్ రోడ్ శాంక్షన్ అయిందని, ఒక నెలలో పనులు ప్రారంభం కావాలని, సింగన్నగూడెం అండర్ పాస్ పనులకు టెండర్లు పిలవాలని, రద్దీ ఎక్కువ ప్రాంతాలు, బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కమిటీ సమావేశంలో మెంబర్ కమ్ సెక్రటరీ, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వి.బాలప్రసాద్, అసిస్టెంట్ పోలీసు కమీషనర్ ఎం.ప్రభాకర్ రెడ్డి, ట్రాఫిక్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీసు ఎం.ప్రభాకరరెడ్డి, మోటారు వెహికల్ ఇన్స్ స్పెక్టర్ ఇమ్రాన్ అహ్మద్, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖల ఇంజనీర్లు, నేషనల్ హైవే అథారిటీ, పంతంగి, గూడూరు టోల్ ప్లాజాల అధికారులు పాల్గొన్నారు.

# రూ.10 కోట్లతో బీబీనగర్ పెద్ద చెరువు మినీ ట్యాంక్‌బండ్‌గా సుందరీకరణ

## చెరువులను ఆక్రమిస్తే మన ఉనికికే ప్రమాదం : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి





*బీబీనగర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త*

చెరువులను అక్రమిస్తే మన ఉనికికే ప్రమాదం పొంచి ఉంటుందని, చెరువులను కుంటలను కాపాడుకోవాల్సిన బాద్యత మన అందరిపై ఉందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని బీబీనగర్ పెద్ద చెరువును, రాఘవాపురంలోని చెరువును, సీనాతండా వద్ద గొల్లపలిల కాలువలను గురువారం అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని చెరువులను, కుంటలను, కాలువలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో గల భువనగిరి చెరువు, బీబీనగర్ చెరువులను సుంద కరీకరణ చేస్తూ పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక కృషి చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని బునాదిగాని కాలువ, పిల్లాయిపల్లి కాలువ, ధర్మారెడ్డిపల్లి కాలువలతో పాటు పలు కాలువలకు అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక నిధులు మంజూరుకై ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. ఇప్పటి వరకు బునాదిగా కాలువ ద్వారా బునాదిగాని చెరువులోకి నీరు చేరలేదన్నారు. కాలువ పూర్తి అయినట్లె తెలిపారు. కాల్వల్లో గుర్రపు డెక్క తొలగించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలువల ద్వారా నీరు సాఫీగా ప్రవహించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హెచ్ఎండిఎ పరిధిలోని అన్ని చెరువుల్లో ఎఫ్ టిఎల్, బఫర్ జోన్ ఏర్పాట్లు చేసేందుకు సిఎం రేవంత్‌రెడ్డి ఆద శించినట్లు తెలిపారు. బీబీనగర్ చెరువు మినీ ట్యాంక్‌బండ్‌గా పనులు పూర్తి చేయడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. త్వరలోనే పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో కేటాయించిన నిధులకు రెండింతల అధిక నిధులతో రూ.10 కోట్లతో మినీ ట్యాంక్ బండ్ తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. బీబీనగర్ చెరువు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బట్టుగూడెం గ్రామంలో మండల స్థాయి క్రీడా పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పోటోళ్ల శ్యామ్‌గౌడ్, పంజాల రామాంజనేయులు, గోళి పింగల్‌రెడ్డి, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గోళి నరేందర్‌రెడ్డి, మల ్లగారి శ్రీనివాస్‌గుప్తా, బండారు ఆగమయ్యగౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, చెరుకు అచ్చయ్యగౌడ్, పంజాల పెంటయ్యగౌడ్, నారగోని మహేష్, వెంకటేశం, దండెం ప్రభకార్, ప్రవీణ్, సురేష్, మధు, రాజు, శ్రీనివాస్, గోపి, రాము, రాజేందర్ నాయక్ తదితరులున్నారు.

# వార్తలకు సముచిత స్థానం ఇవ్వాలి

-పీఐబీవర్ ్క షాపులో నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ పాలనాధికారి టి.పూర్ణచంద్ర
-సైబర్ క్రైం బాధితులు ఎక్కువగా ఉన్నత విద్యా వంతులే
-టి.లక్ష్మినారాయణ డిప్యూటీ ఎస్పీ సైబర్ క్రైం




**నల్లగొండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** సంచలన వార్తలకి ప్రాధాన్యం ఇవ్వకుండా సమాజానికి అవసరమయ్యే వార్తలకు సముచిత స్థానం కల్పిస్తే సమాజంలో మార్పుకు మనం నాంది కావచ్చు. ప్రతి రోజు నిరంతరం మనం ఏదో ఒక విషయం నేర్చుకుంటూనే ఉన్నాం. మరీ ముఖ్యంగా జర్నలిజంలో నిరంతరం మనల్ని మనం నవీనకరించుకోవాలని నల్లగొండ జిల్లా అదనపు పాలనాధికారి పూర్ణ చంద్ర అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్‌లో జర్నలిస్టులకు ఏర్పాటు చేసిన వార్తలాప్ - వర్క్‌షాప్‌లో ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు పాలనాధికారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ నేడు మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడూ మనల్ని మనం నవీకరించుకుంటూ సమాజంలో నాల్గవ స్థంభంగా మీడియా తన పాత్రను సమర్ధవంతంగా నిర్వహిస్తే సమాజంలో మంచి మార్పును మనం చూడవచ్చు. ప్రజాభిప్రాయ ప్రకారం నిజ నిర్ధారణ చేసుకొని వార్తలు రాస్తే బాగుంటుంది. పీఐబీ లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యాలయం నేడు మన మధ్యకు వచ్చి జిల్లా స్థాయిలో వర్ ్కషాప్‌లను నిర్వహిస్తుందని ఇందుకు పీఐబీ బృందాన్ని అభినందిస్తున్నాను. రాష్ట్రంలో రూ.5 నుంచి రూ6కోట్ల మధ్య సైబర్ మోసాల వల్ల నష్టపోతున్నారని సైబర్ క్రైం డిప్యూటీ ఎస్పీ లక్ష్మినారాయణ అన్నారు. సైబర్ క్రైం బాధితులు ఎక్కువగా ఉన్నత విద్యా వంతులే 90శాతంకి పైగా వారే ఉన్నారని అన్నారు. ఈ సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాత్రికేయుల మిత్రులదే. ఎన్‌సీఆర్‌పీ పోర్టల్ /1930 ద్వారా సైబర్ మోసాన్ని తెలియజేయవచ్చు అన్నారు. డిజటల్ యుగంలో మనం కేవలం వార్తలే కాకుండా మనం వాడే మొబైల్ ఫోన్లు తరచూ అప్‌డేట్ చేస్తూ ఉండాలని, ఈ సైబర్ యుగంలో మన డెటాను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరాన్ని గురించి మరో వక్త డాక్ సైంటిస్ట్ జగదీప్‌బాబు తెలియజేశారు. పోషణ మాసం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ గురించి నల్లగొండ జిల్లా ఫీల్డ్ పబ్లిసిటి అధికారి శ్రీ కోటేశ్వర్‌రావు వివరించారు. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వశాఖ పరిధిలోని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, పత్రికా సమాచార కార్యాలయం అందిస్తున్న సేవల గురించి ఆయన వివరంగా తెలియజేశారు. పీఐబీ పనితీరు గురించి పీఐబీ అధికారులు గాయత్రి, శివచరణ్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం

-అదనపు కలెక్టర్ టి.పూర ్ణచంద్ర



**నల్లగొండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** వీరనారి, సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర పేర్కొన్నారు. గురువారం చాకలి ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా నల్లగొండలోని సాగర్ రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పోరాటం చేసిన చాకలి ఐలమ్మ వీరనారి అని కొనియాడారు. జమీందారులను, రజకారులను ఎదిరించి బాంచన్ కాళ్ల మొక్కుతా అనే పరిస్థితి నుంచి బంధూకూని చేతబట్టి అందరికి ధైర్యాన్ని, స్ఫూర్తిని నింపిన వీరవనిత అని అన్నారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని నేటి మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ముని ్సపల్ చైర ్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర ్మన్ అబ ్బగోని రమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జుకూరి రమేష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి రమేష్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు, దుదుక లక్ష్మినారాయణ, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మళ్ల మోహన్ రెడ్డి, రజక సంక్షేమ సంఘం అధ్యక్షుడు అంజయ్య, రాములు, చెన్నయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# పార్కింగ్‌కు నిలయంగా జిల్లా ప్రభుత్వ దవాఖాన

*నల్లగొండ - ప్రభాతవార్త:*



నల్లగొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దావఖానాలో ఎమర్జెన్సీ ఆవరణలో కొన్ని బైకులు ప్రత్యక్షమయ్యాయి. స్టాఫ్, సిబ ్బంది కొన్ని సార్లు చెప్పిన గాని వినని వాహన యజమానులు, అందులో ట్రైనీ డాక్టర్‌గా వచ్చిన ఫిజిషియన్ బండిని అక్కడే పార్ ్క చేయడం విశేషంగా మారింది. ఒకవైపు అవుట్ పోలీస్ పోసింగ్ బండ్లను కూడా అక్కడే పార్క్ చేయడం, తమ బండ్లను చార్జింగ్ పెట్టుకోవడం ఏందని ప్రజలు ముక్కునవేలేస్తున్నారు. నిరంతరం రద్దీగా ఉండే ప్రభుత్వ దవాఖానాలో ఏ టైంలో ఎటు నుంచి అంబులెన్స్ వస్తుందో తెలీదు వచ్చిన వారికి అత్యవసర సమయంలో స్ట్రక్చర్లు అందుబాటులో ఉంచే ప్రదేశంలో వాహనాలు నిలపడం ఏంటని ప్రశ్నించిన పట్టించుకోని ఆసుపత్రి సిబ్బంది.

# ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

: ఎమ్మెల్యే బాలు నాయక్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** కొండమల్లేపల్లి మండల పరిధిలోని గన్యా నాయక్ తండా ప్రజల నీటి దహారి ్తని తీర్చడానికి ఎస్డీఎఫ్ నిధుల నుండి రూ.15లక్షలతో చెన్నారం గేటు నుంచి గన్యా నాయక్ తండా వరకు వేసిన పైపులైన్ గురువారం ఎమ్మెల్యే ప్రారం భించారు. గ్రామాలలో ప్రజలకు తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యుత్ వోల్టేజీ సమస్య నివారించేందుకు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బాలునాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీఈ నగేష్, ఏఈ మల్యాద్రి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, ఎంఎ సిరాజ్ ఖాన్, దూదిపాల శ్రీధర్‌రెడ్డి, ఉట్కూరి వేమన్ రెడ్డి, పసునూరి యుగేందర్ రెడ్డి, గుందం సురేష్, కోట్ల జగదీష్, పటేల్, బొడిగె శంకర్ గౌడ్, మూడావత్ మంగ్యనాయక్, లాలు నాయక్, రమావత్ రాములు, లలితభీమ్‌సింగ్ నాయక్, కళావతి దామోదర్ రెడ్డి, అనితా రాములునాయక్, పవన్ నాయక్, జంగటి వెంకటేష్, లస్కర్, రతన్‌లాల్, కృష్ణారెడ్డి, బాల్‌సింగ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంఈవోను సన్మానించిన పిఆర్‌టియు



**చండూరు రూరల్,26సెప్టెంబర్,ప్రభాతవార్త:** చండూరు మండలానికి మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఉట్కూరి సుధాకర్‌రెడ్డిని గురువారం పిఆర్‌టియు టిఎస్ మండల అధ్యక్షుడు గురజాల ధనయ్య,ప్రధాన కార్యదర్శి కర్నాటి రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి వనం భిక్షపతి,ఉపాధ్యాయులు పిల్లి యాదగిరి, దోటి మధుమోహన్, దోటి కిషన్ ప్రసాద్,ఈసం రాంబాబు, వెంకటేశ్వర్‌రెడ్డి, పిట్టల బాలస్వామి,తదితరులు పాల్గొన్నారు.

# పరిపూర్ణ అరోగ్యం కోసం బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలి

**-మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)*

పరిపూర్ణ అరోగ్యం కోసం బాలికలు పౌష్టికాహారం తీసుకోవాలని మిర్యాలగూడ సిడిపిఓ అర్.మమత అన్నారు. గురువారం పోషణ్ మాసోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని చిల్లాపురం సెక్టార్, మోడల్‌స్కూల్‌శ్రీనివాస్‌నగర్, దుబ్బతండా గురుకుల పాఠశాలలో కిశోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. బాల్య వివాహాల నిర్మూలనవదువు ప్రాధాన్యత వివరించారు. కిశోర బాలికలు పోషకాలు కలిగిన ఆకుకూరలు, కూరగాయాలు, చిరుధాన్యాలు తీసుకోవాలని, సమతుల్య అహారం ప్రాధాన్యతను పాటించాలన్నారు. రక్తహీనత వలన కలిగే నష్టాలు వివరించి జాగ్రత్తలు తెలిపారు. ఈ



కార్యక్రమంలోసూపర్‌వైజర్ వాణి, అంగన్‌వాడీ టీచర్లు భవాని, సక్కు, పద్మ, హెల్త్ సిబ్బంది రెహానా, జయరాణి, రూప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

**-ఛలో విద్యార్థి మహా గర్జనను విజయవంతం చేయాలి**

*మిర్యాలగూడ, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటి వరకు రాష్ట్రంలోవిద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం శోచనీయమని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు. గురువారం ఎస్‌ఎఫ్‌ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఐ పెండింగ్‌లోఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలు దాదాపు రూ.8225 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని, బకాయిలు వెంటనే విడుదల చేసివిద్యార్థుల ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. ఈనెల 27న విద్యార్థి మహా గర్జన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ గర్జన్‌కు విద్యార్థిని



విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్రా సైదానాయక్, లక్ష్మణ్, వెంకటేష్, రమేష్, జగన్, వీరన్న, నితిన్, ప్రీతం, పవన్, సోహను, రిషి, సాయికృష్ణ,మోహన్, దనుష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన

*వేములపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)*

బాలికలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజినిఅన్నారు. గురువారం దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలో గల సల్కునూర్ హైస్కూల్‌లో పోషణ్ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలామృతం,గుడ్లు మద్యాహ్న భోజనం పథకంలో సమతుల పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందుతుందన్నారు. అకు కూరలు, కూరగాయాల వినియోగంపట్ల శ్రద్ధ వహించి విరివిగా వాటిని వాడాలన్నారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమానాయక్, ఉపాధ్యాయులు జానయ్య, మమత, ఉమాబాయి, మాధవి, హెల్త్ సిబ్బందికార్తీక్, హెల్త్ సూపర్‌వైజర్ రంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, సంజాత, కళావతి, ఏఎన్ఎం శిల్పా, వెంకటరమణ, అశావర్కర్ సంధ్యతదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి దేశ అభివృద్ధికి పాటుపడాలి

*భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):*

జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, ట్రైబల్ వెల్ఫేర్, రెడ్ క్రాస్ సొసైటీ, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఎస్టీ పాఠశాల ప్రపంచ భధిరుల దినోత్సవం సందర్భంగా చట్టాలపై అవగాహన, స్వచ్ఛత వారోత్సవాల కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత కోర్టులు, వివిధ స్థాయి నిర్వహణ గురించి, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ బాలల హక్కులు, సంరక్షణ అంశంపై రూపొందించిన పథకం, బాల్య వివాహాలు, బాల కార్మిక నిర్మూలన, న్యాయ సహాయం, రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు, విధులు అంశాలపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. డాక్టర్ అనిల్ వినికిడి లోపం రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు. జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నాగిరెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి పౌరులై దేశ అభివృద్ధికి పాటుపడాలని తెలియజేసి స్వచ్ఛత వారోత్సవాలు జరుగుతున్నాయని, దీనిలో భాగంగా పాఠశాల ఆవరణాన్ని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. భువనగిరి న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్ మాట్లాడుతూ.. ఏదేని న్యాయ సలహాకై న్యాయ సహాయ న్యాయవాదులను సంప్రదించవచ్చని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్




బాలాజీ మాట్లాడుతూ.. తమ సంస్థ ద్వారా ఎన్నో సంఘ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, పాఠశాలలో త్రాగు నీటి సమస్య ఉందని, దీనికై ఫిల్టర్ ఏర్పాటు చేయటానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి మాట్లాడుతూ.. తమ పాఠశాలలో అన్ని ప్రమాణాలను పాటిస్తున్నామని, బాలికల ఆరోగ్య సంరక్షణకై, వారి విద్యాభివృద్ధికి పాఠశాల ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఉపేందర్, న్యాయవాది రాజిరెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎస్.జైపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేశారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

*భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త):*

భూమికోసం భుక్తి కోసం పేద ప్రజల ఆత్మ గౌరవం కోసం విరోచితంగా పోరాడిన రజక జాతి ముద్దుబిడ్డ చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు సందర్భంగా భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలోని రజక సంఘం అధ్యక్షులు చేరాల చిన్న నరసింహ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ చైర్పర్సన్ బాత్కాలింగస్వామి, కౌన్సిలర్ దేవరాయ కుమార్, గౌరవ సలహాదారులు ఇబ్రహీంపట్నం రమేష్, చేరాల బుచ్చయ్య, గొరుకంటి నరసింహ, ఉపాధ్యక్షుడు సైదుగాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి చేరాల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ వార్త

## పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన

*వేములపల్లి, సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)*

బాలికలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు పోషక విలువలతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పరిమి రజినిఅన్నారు. గురువారం దామరచర్ల ప్రాజెక్ట్ పరిధిలో గల సల్కునూర్ హైస్కూల్‌లో పోషణ్ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న బాలామృతం,గుడ్లు మద్యాహ్న భోజనం పథకంలో సమతుల పోషక విలువలతో కూడిన పౌష్టికాహారం అందుతుందన్నారు. అకు కూరలు, కూరగాయాల వినియోగంపట్ల శ్రద్ధ వహించి విరివిగా వాటిని వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమానాయక్, ఉపాధ్యాయులు జానయ్య, మమత, ఉమాబాయి, మాధవి, హెల్త్ సిబ్బందికార్తీక్, హెల్త్ సూపర్‌వైజర్ రంగమ్మ, అంగన్‌వాడీ టీచర్లు జ్యోతి, సంజాత, కళావతి, ఏఎన్ఎం శిల్పా, వెంకటరమణ, అశావర్కర్ సంధ్యతదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నాటండి పర్యావరణ సమతుల్యానికి తోడ్పడండి

*ఆలేరు (ప్రభాతవార్త):*




చెట్లు నాటి పర్యావరణానికి పర్యావరణ సమతుల్యతకు తోడ్పడాలని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రావుల సత్యనారాయణ రెడ్డి అన్నారు. గురువారం ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎన్సిసి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ సిబ్బంది సహకారంతో ఎన్సిసి క్యాడెట్లచే చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. వాతావరణ నియంత్రణలో వాటి పాత్రతో పాటు, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యతకు తోడ్పడే అవసరమైన పర్యావరణ వ్యవస్థ సేవలను చెట్లు అందిస్తాయని, కర్బన ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యానికి మద్దతు ఇవ్వడానికి, పర్యావరణ సవాళ్లు మెరుగువరచడానికి చెట్లు ఉపయోగపడతాయని అన్నారు. చెట్లు లేకుండా భూమిపై జీవం ఉండదని, చెట్లు నాటడం సామాజిక బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి అధికారి దూదల వెంకటేష్, ఉపాధ్యాయులు పసుపులేటి నరేంద్ర స్వామి, రెడ్డిపల్లి సైదులు, పూల నాగయ్య, హేమలత, మేఘరాజు, మున్సిపల్ పూల నాగయ్య, హేమలత, మేఘరాజు, మున్సిపల్ సిబ్బంది నర్సింహ, బాలసిద్దులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకు కూరలు తిని ఆరోగ్యంగా ఉండాలి

*గుండాల (ప్రభాతవార్త):*



మండలంలోని గంగాపురం గ్రామంలో అంగన్వాడీ సెంటర్‌లో పోషణ మాసం కార్యక్రమం నిర్వ హించారు. సందర్భంగా సూపర్‌వైజర్, షేమీమ్ మాట్లాడుతూ.. తల్లులు, గర్భవతులు ఎక్కువగా రక్తహీనత బారిన పడ కుండా అన్ని రకాల ఆహార పదార్థాలు, భోజనంలో కలుపుకొని తినాలని అన్నారు. మొదటి 100 రోజులు చాలా ముఖ్యమైనవని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు లభించే ఆకుకూరలను తీసుకోవాలన్నారు. గ్రామంలో మహిళలు ఎక్కువగా మునగ, గోంగూర, బచ్చలికూరలు ప్రతి మహిళ ఇండ్లలో పెరటి తోటలో పెంచుకోవాలని, చిన్న పిల్లలకు ఎటు వంటి జబ్బులకు గురి కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ టీ.యాదలక్ష్మి, ఆశ, పరిదా, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ మంచినీటి సమస్యలపై శిక్షణ తరగతులు

**మోతె,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):**

గ్రామాల్లో ఇంటింటి మంచినీటి నల్లాలు లీకైనప్పుడు సత్వర పరిష్కారం కొరకు శిక్షణ తరగతులు ఉపయోగ పడతాయని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీ శక్తి భవనంలో మిషన్ భగీరథశాఖ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులలో భాగంగా మోతె మండలంతోపాటు చివ్వెంల క్లస్టర్‌లకు సంబందించిన ఆయా గ్రామాల పారిశుధ్య కార్మికులతో పాటు మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతలును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటిరోజు పైప్‌లైన్‌లు పగలడంతోపాటు ఎలా అనుసంధానం చేయాలో వాటిపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ తరగతలు ఈ నెల 30వ తారీఖు వరకు ఉంటాయని, తప్పకుండా విధిగా హాజరు



కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ అరుణాకర్,ఎంపిడివో ఆంజనేయులు,ఏఈ మణికంఠ,పారిశుద్ద్య కార్మికులు ,మిషన్ భగీరథ సహాయకులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవాలి

**పెన్‌పహాడ్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):**

పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా లింగాల సబ్ సెంటర్‌పరిధిలోని గ్రామంలో గురువారం హెల్త్ సూపర్వైజర్ బి.సైదులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పర్యావరణం మన ఆరోగ్యాన్ని శ్రేయస్సును గణనీయంగా ప్రభావితం చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న పర్యావరణ ఆరోగ్య దినోత్సవం జరుపుకుంటున్నామని , ఈ సంవత్సరం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం మన పరిసరాలను మెరుగుపరచడానికి ప్రజలు, ప్రభుత్వాలు కలిసి పని చేయాలని పర్యావరణ ఆరోగ్య విపత్తు తగ్గించడం అన్నారు.ప్రజల ఆరోగ్యం వారి పరిసరాల ఆరోగ్యంతో ముడిపడి ఉందని,ఆరోగ్య కరమైన వాతావరణం ఆరోగ్యకరమైన వ్యక్తులను తయారు చేస్తుందని తెలిపారు. పర్యావరణం,మానవ ఆరోగ్యం మద్య పరస్పర సంబంధం గురించి ,అదేవిదంగా నీరు వాయు కాలుష్యం




,ఆహార భద్రత ,వ్యర్థాల నిర్వహణ వంటి సమస్యలను పరిష్కరించడం ప్రజారోగ్యానికి చాలా ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నసీమా, ఆశవర్కర్లు సుజాత, కనకమ్మ, ప్రజలు పాల్గొన్నారు.

# కుంట అలుగును ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

## ఆయకట్టు రైతులు

**పెన్‌పహాడ్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):**

పెన్‌పహాడ్ గ్రామ శివారులోని గౌండ్లదానికుంట అలుగును గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం ధ్వంసం చేశారని అక్కడి ఆయకట్టు రైతులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఇదేవిదంగా ధ్వంసం చేయగా పక్కన ఆయకట్టు రైతులంతా కలిసి మరమ్మత్తులు చేసుకున్నామని,మళ్లీ బుధవారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని,దీనివల్ల కుంటలో నీటి నిల్వ తగ్గి రాబోయే కాలంలో పంటలకు నీటి ఎద్దడి ఏర్పడుతుందని వాపోయారు. ఈ చర్యలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి వారిమీద తగు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇన్చార్జ్ తహసీల్దార్ లాలు నాయక్, ఇరిగేషన్ శాఖవారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విషయంలో అధికారులు వారిమీద తగిన చర్యలు తీసుకొని అలుగును పటిష్టం చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ



సంఘటనపై ఇన్చార్జ్ తహసీల్దార్ లాలునాయక్‌కు చరవాణిలో రైతులు తెలపగా,వారు స్పందిస్తూ తామే స్వయంగా ఫీల్డ్ మీదకు వచ్చి పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండెంపల్లి దేవాందర్, మున్నా రమేష్,మున్నా, జాను,డి.సురేందర్,జె.నరేష్,కొండా సుధాకర్, రంగినేని భారతి,తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ మృతి పార్టీకి తీరని లోటు

**నూతనకల్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):**

గుండగాని లక్ష్మమ్మ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని అలుగునూరు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు గుండగాని విజయ్ తల్లి లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందగా, వారి దశదిన కర్మ కార్యక్రమానికి హాజరై లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోణకునూరు సైదులు గౌడ్,ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్, సోషల్ మీడియా కో కన్వీనర్ బోల్క సైదులు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షులు బంటు క్రాంతి,నాయకులు ములకలపల్లి గణేష్,గుండగాని సైదులు, బంటు శ్రీను, గణేష్,కుశలవ,శ్రీరాములు, వెంకన్న, లక్ష్మయ్య, శివ, శ్రీను, శ్రీరాములు,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**భువనగిరి రూరల్,(ప్రభాతవార్త):**

భారతీయ జనతా పార్టీ భువనగిరి పట్టణ శాఖ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందం ర్భంగా బీజేపీ జిల్లా ఉపా ధ్యక్షులు జనేపల్లి శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ భూమి, భూక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిలించిన అగ్ని కణం చిట్యాల ఐలమ్మ అని, ఐలమ్మ ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని, ఆమె త్యాగాలను, పోరాట స్ఫూర్తిని స్మరించుకుందామని ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పురపాల సంఘం వైస్ చైర్మన్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రత్నపురం శ్రీశైలం, రాళ్ల బండి కృష్ణమాచారి, జనగాం నరసింహ చారి, ఎదుగని సంతోష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గ పత్తి లక్ష్మీనారాయణ గౌడ్, కోళ్ల బిక్షపతి కొల్లోదు, సతీష్ కుమార్, గాయపాక పృధ్వీరాజ్, ధాత్రక్ రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# సూర్యాపేట వార్త

# కాంగ్రెస్‌లో చేరిక

**ప్రభాతవార్త, సూర్యాపేట**



వైట్ హౌస్‌లో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్‌రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి సమక్షంలో సూర్యాపేట పట్టణంలోని 12 వార్డు పిల్లల మర్రి నుండి చెరుకుపల్లి వెంకట్ లాల్, చెరుకుపల్లి వెంకన్న మాజీ ఉపసర్పంచ్, చింతా వెంకన్న, దూరేపల్లి దేవయ్య, చింతకింది వెంకన్న, లంజపల్లి మల్లయ్య సుమారు 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరినవారికి కండువాలు కప్పిసాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత వెంకన్న, సంద సైదులు, కోట్ల సైదులు, కోట్ల నవీన్, చేరుకుపల్లి చంద్రశేఖర్, జెర్రిపోతుల నరేందర్, సాడక్, చేరుకుపల్లి బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మోతె,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):**



తెలంగాణ సాయుద పోరాటయోధురాలు, బహుజన చైతన్యానికి ,మహిళా శక్తికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం మండల పరిధిలోని రావికుంటత తండా ప్రాథమిక పాఠశాలలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు సిహెచ్ సింహాద్రి,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కూలిన ఇల్లు

## రోధిస్తున్న బాధితులు

**పెన్‌పహాడ్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):**

ఇటీవల కురిసిన భారీ వర్షానికి పెన్‌పహాడ్ మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన చెరువుపల్లి కృష్ణయ్య నీలమ్మల ఇల్లు పూర్తిగా కూలి పోయిం గూడు లేని పరిస్థితి దాపురించడంతో బాధితులు రో ధిస్తూ తమ ఆవేధన వ్యక్తం చేస్తు న్నారు. ఇంట్లో ఉన్న సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయి ందని ,సంబ ందిత అధికారులు పరిశీలించి ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం తమకు ఇం దిరమ్మ గృహాన్ని మంజూరు చేయాలని ప్రభుత్వానికి అధికారులకు మొ రపెడుతున్నారు. ఈ కుటంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

ఆలేరు ప్రభాతవార్త:

కేంద్రంలో నరేంద్ర మోడీ సర్కార్ ముందుకు తెచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్‌లు, 3 నేర చట్టాలను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం ఆపాలని, కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్‌లను పర్మినెంట్ చేసి 26వేలు కనీస వేతనంను అమలు చేయాలని, ఆటో అండ్ మోటార్ వాహన కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్మిక డిక్లరేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ 2 ఐఎఫ్‌టియుల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 30న ఛలో హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నాను ఏర్పాటు చేశామని ఈ ధర్నాలో అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ కార్మికులకు కోరారు. గురువారం ఆలేరులో టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) ఇందిరాపార్క్ ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రతి ఎన్నికల సందర్భంగా ప్రజలకు, కార్మికులకు తదితర వర్గాలకు అనేక మోసపూరితమైన హామీలను ఇవ్వడం, ఆ తరువాత అధికారమే పరమావధిగా ఎంచుకొని దేశాన్ని, రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయిస్తూ ప్రజలను వంచనకు గురిచేయడం, అంబానీ, అదానీ తదితర సంపన్న వర్గాల ప్రయోజనాల కోసమే పాలనను కొనసాగిస్తూ, దేశ సంపదను, వనరులను దోచూపెడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్



పరం చేయడం, దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రాచపుండుల తయారు చేస్తూ, దేశ తిరోగమన విధానాలను విధానంగా ఎంచుకున్న పాలకులు ప్రజల ప్రయోజనాలకు గండి కొడుతున్నారని, ఇలాగే ఈ ప్రభుత్వాలు ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలను అనుసరిస్తే ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. ప్రజలు, కార్మికులు, రైతులు ఎవరైనా తమ సమస్యల పరిష్కారం కోసం తెగించి పోరాడకుండా ఫలితాలు రావని స్పష్టం చేశారు. అందులో భాగంగానే సెప్టెంబర్ 30న ఐఎఫ్‌టియు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణలో 2 ఐఎఫ్‌టియులు జాయింట్‌గా హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రాష్ట్ర స్థాయి మహా ధర్నాను ఇందిరాపార్క్ వద్ద ఏర్పాటు చేశామని కార్మిక వర్గం ఆ ఒక్కరోజు సమయం కేటాయించి ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దేశ్వరస్వామి, టాటా ఏస్ డ్రైవర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) అధ్యక్షులు ఎగ్గిడి ఉప్పలయ్య, చిమ్మి వెంకటేష్, ఒగ్గు బీరప్ప, మారగాని మధు, రాగుల నర్సింహులు, ఎగ్గిడి శ్రీకాంత్, జూకంటి సిద్ధులు, చిమ్మి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చొరవ

### -జిల్లా కలెక్టర్ హనుమంతుకే.జెండగే

భువనగిరి ప్రభాతవార్త:

వయోవృద్ధుల సంక్షేమానికి అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఆయన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం పోస్టర్‌ను విడుదల చేశారు. వచ్చే అక్టోబర్ 1వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ వయోవృద్ధుల వారోత్సవ కార్యక్రమాలలో వయోవృద్ధుల రక్షణ, వారి హక్కుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అనాధలైన వయోవృద్ధులను గుర్తించి వసతి సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ



అధికారి కే.నరసింహారావు, తెలంగాణ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్ సభ్యులు, రిటైర్డ్ ఎంప్లాయిస్ బాలేశ్వర్, చంద్రశేఖర్, సోమన్న, రమేష్, జ్ఞానేశ్వర్, బిక్షపతి, సీడీపీఓలు శైలజ, జ్యోత్స్న, స్వరాజ్యం, రమ, సమీరా, మీర్జా, మహిళా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాయంలోనే అభివృద్ధి

ఆలేరు ప్రభాతవార్త:

ఆలేరు నియోజకవర్గం కేంద్రం మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగిందని బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్, మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలో స్థానిక త్వంతి దొంతిరి సోమిరెడ్డి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకుల గురించి మాట్లాడిన మాటలను ఖండిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్నా కూడా మండలంలో ఏ ఒక్క అభివృద్ధి చేయలేదని గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ మొదలు చేసిన అభివృద్ధి పనులే ఉన్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులను రగామాలోల తిరగనివ్వమని చెప్పడం విడ్డూరమని అన్నారు. నిధులు తెచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి దక్కుతుందని, మీరు చేసే అభివృద్ధి పనులను చూసి కొన్ని నెలలు జరుగుతే ప్రజలు ఎవరు ఎవరిని తిరగనివ్వరో అర్థమవుతుందని తెలిపారు. మరోసారి బీఆర్ఎస్ నాయకుల మీద అనుచిత



వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని హెచ్చరిస్తూ ఖబర్దార్ అని తెలిపారు. ఈ కార్యప్రకమంలో మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ బేతి రాములు, జెల్లి నరసింహులు, మాజీ సర్పంచ్ కోటగిరి పాండరి, దయ్యాల సంపత్, జూకంటి ఉప్పలయ్య, ఎండి.జమాల్, ఎండి.పాయెజ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ చిట్యాల(చాకలి) ఐలమ్మ 129వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఇందిరా, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా రజక సంఘం అధ్యక్షులు వడ్డబోయిన శ్రీరాములు, ఆధ్వర్యంలో ఐలమ్మ చిత్రపతానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.



## ఎల్‌ఓసీ చెక్కు అందజేసిన శాసనసభ్యులు కుంభం

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

మండల పరిధిలోని వడపర్తి గ్రామానికి చెందిన వెంకటేష్‌కు చికిత్స నిమితన్తం విడుదలైన 2.50 లక్షల ఎల్‌ఓసీ చెక్కును గురువారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు జిన్న సత్తయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు


ఆలేరు ప్రభాతవార్త:



ఆలేరు పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎంఎ ఏజాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోటి ఉమెన్స్ కళాశాలను చాకలి ఐల్లమ్మ నామకరణం చేయడంతో నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏజాజ్ మాట్లాడుతూ.. భూమికోసం భూక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కొరకు సాగిన పోరాటంలో ఐలమ్మ కీలక పాత్ర పోషించారని అన్నారు. ఐలమ్మ ఆశయల సాధనకు అందరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మెంబర్ ఎగ్గిడి శ్రీశైలం, ఏఎంసి డైరెక్టర్‌లు ఎగ్గిడి యాదగిరి, సముద్రాల సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ ముదిగొండ శ్రీకాంత్, ఐఎన్‌టియుసి ఆలేటి అనిల్, ఆగండి ఆంజనేయులు, పోరాళ సతీష్, పిక్క శ్రీనివాస్, జెట్టా సిద్ధులు, లోకేష్, కొన్నే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

గుండాల ప్రభాతవార్త:



జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ సైదులు అన్నారు. గురువారం ఆయన విల ేకరులతో మాటా ్లడారు. ఇరు పక్షాలు ఇరువ ర్గాలు రాజీ పడితే గెలుపొందడమే రాజీవ ార్గమే న్యాయం జరుగుత ుందన్నారు. ఈనెల 28న నిర ్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను ఇరువర్గాలు సద్వినియోగం చేసుక ోవాలని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరు గుతు ందన్నారు. ఇరువర్గాల రాజీపడితే న్యాయం జరుగుతుందని, కక్ష, కారుణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని ఎస్ఐ సైదులు అన్నారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ్ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, ఇతర రాజీ పడ్డ దగిన కేసుల్లో రాజీ పడాలని సూచించారు. ఇరువర్గాల గెలుపుకోసం చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకొని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృధా చేసుకోవద్దని ఆయన సూచించారు.

## కాలనీవాసుల వితరణ

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

మండల కేంద్రానికి చెందిన బూడిద రవిగౌడ్ ఇటీవల అస్వస్థతకు గురై మరణించాడు. రవి కుటుంబానికి బాసటగా నిలుస్తామని బ్యాంకు కాలనీ వాసులు రూ.46,500లకు కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుబ్బల అంజిరెడ్డి, గుండెగాని ఐలయ్య, పంచర్ల రామకృష్ణ, గుండగాని సత్తయ్య, సంతోష్, శివారెడ్డి, మల్లేష్, కరుణాకర్, సింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి తరానికి చాకలి ఐలమ్మ మార్గదర్శి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని నేటి తరానికి ఆమె ఒ క మార్గదర్శి అని రజక లాండ్రి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఇందిరాల నర్సయ్య అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పట్టణం లోని అమరవీరుల స్థూపం వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సయ్య మాట్లాడుతూ బడుగు జీవుల రక్తాన్ని పీల్చే దొరలకు ఎదురొడ్డి నిలబడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని మహిళ లోకానికి, యువతరానికి ఆమె ఆదర్శం అన్నారు. తెలం గాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన మహనీయురాలు ఐలమ్మ అని, ఆమె పేరు లేనిదే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం లేదంటే అతిశయో



క్తి కాదని అన్నారు. ఈ కార్య క్రమంలో యూనియన్ నాయకులు అలవాట ఉపేందర్, ఇందిరాల రాంబాబు, వద్దా నవు శ్రీను, అంజి, నరసింహారావు, సాయిబాబా, దుగ్గి బ్రహ్మం, తిరపయ్య, ఐ.నరేష్, దీప, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## ఘనంగా ఐలమ్మ జయంతి

నేరేడుచర్ల సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)



తెలంగాణ సాయుధ పోరాట మార్గదర్శి చాకలి ఐలమ్మ జయంతిని నేరేడుచర్లలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలి వద్ద ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాల ధనుంజయనాయుడు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటి సభ్యుడు కొదమగుండ్ల నగేష్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, ప్రధాన కార్యదర్శి కొమ్మరాజు వెంకట్, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్, మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి, పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, బెల్లంకొండ శేఖర్, బిఆర్ఎస్ నాయకులు కర్రి సతీష్‌రెడ్డి, తక్కెళ్ల నాగార్జున, ఎడ్ల సైదులు, కొండా రాము, ఊదర వెంకన్న, కె.భరత్, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ యుటిఎఫ్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)

ఈనెల 29, 30 తేదీల్లో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ మైలారపు వెంకన్న ప్రాంగణంలో జరిగే జిల్లా 5వ మహాసభలను జయప్రదం చేయాలని సీనియర్ నాయకులు చెన్న సైదులు, జిల్లా కార్యదర్శి ఆర్.దామోదర్‌లు కోరారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మహాసభకు సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో టిఎస్ యుటిఎఫ్ ఎప్పుడు ముందుంటుందని, ప్రభుత్వం పెండింగ్ డిఏలు మంజూరు చేయాలని, పీఆర్‌సి వెంటనే ప్రకటించాలని కోరారు. అలాగే గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే



పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, జహూర్ అలం, లక్ష్మికాంత్, వెంకటేశ్వర్లు, ప్రభాకర్‌రెడ్డి, చిక్కుళ్ల గోవిందు, జనార్ధన్‌రెడ్డి, కమల, సుహాసిని, జ్యోతి, రేణుక ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొలిశెట్టి రమణమ్మ మృతి పట్ల సంతాపం

హుజూర్‌నగర్‌రూరల్ సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)



హుజూర్‌నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పొలిశెట్టి లక్ష్మీనరసింహారావు మాతృమూర్తి పొలిశెట్టి రమణమ్మ గురువారం అనారోగ్యంతో మరణించారు. రమణమ్మ మృతి పట్ల హుజూర్‌నగర్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, నాయకులు సంతాపం వ్యక్తం చేస్తూ ఆమె పార్థివ దేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె మృతిపట్ల సంతాపం తెలిపిన వారిలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కుక్కడపు రామ్మోహన్‌రావు, గజ్జి ప్రభాకర్, టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి,రైస్ మిల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న, వీరనారాయణ, సాంబయ్య, నరేష్, వెంకన్న, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అందించడమే లక్ష్యంగా పనిచేయాలి

### -మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత

భూదాన్ పోచంపల్లి (ప్రభాతవార్త)

ప్రతి ఒక్క గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు అందించాలని, ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే పరిష్కరించాలని మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన మిషన్ భగీరథ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ లలిత మాట్లాడుతూ.. గ్రామాలలో



ట్యాంకులు పైప్ లైన్లు గేట్ వాల్వు, వాటి రిపేర్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని, పైప్లైన్ లీకేజీలు వాటి కారణాలు వాటిని ఎలా నవరించాలో ఈ శిక్షణను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా సూపరిటెండెంట్ ఇంజనీర్ వై.కిష్టయ్య, భువనగిరి డివిజన్ ఎగ్జిక్యూటివ్ కరుణాకర్, గ్రేడ్ ఈఈ లక్ష్మీనారాయణ, డిఈఈ దిన్ దయాల్, ఏఈఈ సాయినాథ్ రెడ్డి, శ్వేత, మిషన్ భగీరథ హెల్పర్స్ మరాటి నరసింహ, మంచాల నరసింహ, ఎస్.కే.షరీఫ్, రాములు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సీతారాముల మాస కళ్యాణం

ప్రభాతవార్త, సూర్యాపేట :



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిరం నందు పునర్వసు నక్షత్ర సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారికి గురువారం నాడు ఉదయం 9 గం॥లకు పంచామృత అభిషేకలు నిర్వహించారు. అనంతరం పునర్వసు మాస కళ్యాణ మహోత్సవమును కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు ఆధ్వర్యంలో ధరూరి రాఘవచార్యుల చేతుల మీదుగా శాస్త్రోక్తముగా కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవములో పెద్ద ఎత్తున దంపతులు, భక్తులు పాల్గొని వేడుకలను తిలకించారు. అమ్మ వారికి స్వామివార్లకు తలంబ్రాలు పోశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, తదియ ఆరాధన (అన్నదానం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు, కార్యదర్శి నకిరెకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, సోమ సుమన్, సోమ ధనుంజయ్, మురళి కృష్ణ, శీల శంకర్, చిత్తలూరి శ్రీధర్, విజయ్, గజ్జి రాజేష్, శేఖర్, మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన రాజాపేట ఎంఈవో చందా రమేష్‌కు పలువురి సన్మానం

రాజాపేట (ప్రభాతవార్త)

రాజాపేట మండల విద్యాధికారిగా గురువారం బాధ్యతలు చేపట్టిన చందా రమేష్‌ను పలువురు ఉపాధ్యాయులు పూలమాలలు పుష్పగుచ్ఛం శాలువాలతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల వారు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## ఎంఈవో, ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

నేరేడుచర్ల సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుట్లూరి సత్యనారాయణరెడ్డి ఎంఈవో అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గురుపూజోత్సవ



కార్య క్రమంలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా సెలక్ట్ అయిన నకిరెకంటి విజయ్‌కుమార్‌ను, పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేసి రిటైర్డ్ అయిన కోటిరెడ్డిని గురువారం తోటి ఉపాధ్యాయులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు మామిళ్ల శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాసరావు, ప్రభాకర్‌రెడ్డి, ఆనంద్, అశోక్, శ్రీనివాస్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్వాడి కేంద్రాలను ఉపయోగించుకోవాలి

మేళ్లచెరువు సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీవెంకటేశ్వర కస్తూరి కళ్యాణ మండపంలో గురువారం జరిగిన మండల స్థాయి పోషణ అభియాన్ కార్యక్రమాల సభలో సిడిపివో పారిజాత, తహసిల్దార్‌జ్యోతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు,



చిన్నారులు తమ తమ గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో ఉచితంగా అందిస్తున్న పోషకాహారాలు, చిన్నారులు వి ద్య పై న ం కార్యక్రమాలు ఉపయోగించుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రభుత్వం బలమైన పోషకాహారాలు ఉచితంగా అందజేస్తున్నా మని ఇట్టిపోషకాహారాల ద్వారా మంచి ఆరోగ్యం పొందాలని కోరారు. తదుపరి సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసాలు, ఆహార ప్రదర్శన, నిర్వహించారు. తదుపరి ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, 42 అంగన్వాడి కే ంద్రాల టీచర్లు, ఆయాలు, పెద్ద సంఖ్యలో గర్భిణీలు, బా లింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

## తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై అవగాహన

నేరేడుచర్ల సెప్టెంబర్ 26 (ప్రభాతవార్త)

స్వచ్ఛత హి సేవ -2024 కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపాల్టీలోని 12వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త నిర్వహణపై మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ వార్డు ప్రజలచే తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా ఇంటి ముందుకు వచ్చే చెత్తబండి వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌పిలు, వార్డు అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమలగిరి మండలంలో డిటిఎఫ్ సభ్యత్వ నమోదు

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలో డెమోక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డిటిఎఫ్) సభ్యత్వ నమోదులో భాగంగా జడ్పిహెచ్ఎస్ తిరుమలగిరి, పిఎస్ జివి తిరుమలగిరి, జడ్పిహెచ్ఎస్ తొండ, పిఎస్ తొండ, జడ్పిహెచ్ఎస్ గుండెపురి, పిఎస్ గుండెపురి, జడ్పిహెచ్ఎస్ తాటిపాముల, పిఎస్ తాటిపాముల, జడ్పిహెచ్ఎస్ జలాల్పురం పాఠశాలలో సభ్యత్వ నమోదులో భాగంగా ఉపాధ్యాయుల సమస్యల సాధనలో డిటిఎఫ్ సంఘం ముందుంటుందని రాష్ట్ర కౌన్సిలర్ దశరథ రామారావు తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు ఆనందభాస్కర్ మాట్లాడుతూ జివో.317 మ్యుత్చువల్ ఉపాధ్యాయులకు సర్వీస్‌ను పరిగణనలో తీసుకోని న్యాయం చేయాలని జూన్ 2024 బదిలీల్లో సబస్ట్యూట్ రాని కారణంగా రిలీవ్ కాని ఉపాధ్యాయులకు వెంటనే న్యాయం చేయాలని తుంగతుర్తి ఎస్‌టిఓలో బిల్లుల విషయంలో ఉపాధ్యాయులను వేధిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలలో సర్వీస్ పర్సన్‌లను నియామకం జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి.రావు, మండల బాధ్యులు తందు ప్రభాకర్, నాకిరికాంతి వెంకన్న, జి.వెంకటేశ్వర్లు, గుడిపాటి నరేష్, అంతయ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక మండల విద్యాధికారి శాంతయ్య, మండల నోడల్ అధికారి దామెర శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, అశోక్‌ని కలిసి మండల విద్యారంగ సమస్యల పరిష్కారానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు



# సీజ్ చేసిన ఇసుక డంపులను అక్రమంగా తరలింపు

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ అనంతారం గ్రామ సమీపంలో సి 5 ఇన్‌ఫ్రా కంపెనీ ప్రాంతంలో సీజ్ చేసిన ఇసుక డంపులను ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. జెసిబిల సహాయంతో పట్టపగలే ట్రాక్టర్లను నింపుకోని విక్రయిస్తున్నట్లు సమాచారం. అనంతారం బిక్కేరు పైన చెక్ డ్యాం నిర్మించే సి 5 ఇన్‌ఫ్రా కంపెనీ తమ మెటీరియల్ నిల్వ చేసే ప్రాంతంలో సుమారుగా 250 టిప్పర్ల ఇసుకను అక్రమంగా డంప్ చేసి లారీల ద్వారా హైదరాబాద్ తరలిస్తుండగా అనంతారం గ్రామ ప్రజలు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు కొందరు కలిసి దాన్ని నిలిపివేశారు. 14 మే 2022లో అప్పటి తహసీల్దార్ సంతోష్‌కిరణ్ ఇసుక డంప్‌ను సీజ్ చేశారు. ఈ మధ్య కాలంలో సి 5 ఇన్‌ఫ్రా కంపెనీ వేసిన షెడ్లను అన్నిటిని తొలగించారు. ఉన్న ఇసుకపై కొందరు ట్రాక్టర్ యజమానుల కన్ను పడింది.



ఇసుక డంపులను అక్రమ రవాణా చేసే కొందరు జెసిబి సహాయంతో టిప్పర్లు, ట్రాక్టర్లతో ఇసుకను రవాణా చేస్తూ కాజేస్తున్నారు. అక్రమంగా ఇసుకను రవాణా చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.


## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**తిరుమలగిరి 26 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయ రాములు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చేసిన వీర మహిళ మహిళలందరికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరూ ఆమె అడుగుజాడల్లో నడవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కార్యాలయంలో : తిరుమలగిరి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ లాజర్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ భీమ్‌సింగ్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో : తిరుమలగిరి మండల తహసీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు.




తహసీల్దార్ హరిప్రసాద్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ జానీ మహ్మద్, ఆర్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో : తిరుమలగిరి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలలో ఆ పాఠశాల ప్రదానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వీరానిరి చాకలి ఐలమ్మ

**మోత్కూర్ ప్రభాతవార్త:**



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వీరానిరి చాకలి ఐలమ్మ అని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మోత్కూర్‌లో ఆమె చిత్రపటానికి బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. భూమి, భుక్తి కోసం, తెలంగాణ విముక్తి కోసం నాడు రజాకార్ల ఎదురొడ్డి పేద ప్రజలకు అండగా నిలిచిన ఐలమ్మ స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్ నేత, స్థానిక నాయకులు మేడబోయిన శ్రీశైలం యాదవ్, బోడ భాస్కర్, జనార్ధన్, వెంకన్న రవి, అమృత సత్తయ్య, లక్ష్మీ పాల్గొన్నారు.

## అంగన్వాడీ సెంటర్‌కు ఫ్యాన్లను బహూకరించిన బాలు యాదవ్

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి కాంగ్రెస్ యూత్ మండల అధ్యక్షుడు బాలు యాదవ్ సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి తన ధ్యేయమని, గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చెందడానికి తన వంతు సహాయ సహకారాలను అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సులోచన, లత, రాజు, మల్లేష్, ప్రవీణ్, వీరేష్, ఐలేష్, మధుకర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**నూతనకల్,26సెప్టెంబర్,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని దిర్శనపల్లి సబ్ స్టేషన్‌నుండి ముకుందాపురం సబ్ స్టేషన్ వరకు వెళ్లే 33 కెవి ఇంటర్ లీగ్ లైన్ నిర్మాణంలో భాగంగా నేడు (శుక్రవారం) ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు దిర్శనపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**మోత్కూర్ ప్రభాతవార్త:**



చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని మోత్కూర్ పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్‌లు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందరర్భంగా వారు మాట్లాడుతూ.. ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐలమ్మ, మన్మోహన్ సింగ్‌ల జయంతి వేడుకలు

**మోత్కూర్ ప్రభాతవార్త:**



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రం అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ, మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ పుట్టినరోజులు సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీ నరసింహా రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ పెలంపూడి వెంకటేశ్వర్లు, అవిశెట్టి అవిలిమల్లు, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లిపెద్ది మల్లారెడ్డి, అన్నెపు నర్సింహా, పల్లపు సమ్మయ్య, మెంట నాగేష్, ఉయ్యాల అంజయ్య, బత్తిని గోపాల్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ మోత్కూర్ నగర నూతన కార్యవర్గం ఎన్నిక

**మోత్కూర్ ప్రభాతవార్త:**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మోత్కూర్ శాఖ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన కమిటీని నియమించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఏబీవీపీ ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ సుర్వి మణికంఠ పాల్గొన్నారు. మోత్కూర్ నగర కార్యదర్శిగా నునేముంతల సాయిహర్షిత్, సంయుక్త కార్యదర్శిగా వినాయక్, సంజయ్, ఉపాధ్యక్షుడిగా కడారి శివశంకర్, అంచిత నగర కార్యవర్గ సభ్యులు సాయిగణేష్, వరుణ్, శ్రవణ్‌లను ఎన్నుకున్నారు.

# అకారణ సస్పెన్షన్‌లను ఎత్తివేయాలి

**- వేధించడం మానుకోవాలి**

**- నల్ల బ్యాడ్జీలతో కార్యదర్శులు, ఎంపిడివో, ఎంపివో సిబ్బంది నిరసనలు**

మేళ్లచెరువు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నల్లగొండ జిల్లాలో ఎంపిడివోను, గ్రామ పంచాయితీల కార్యదర్శుల సస్పెన ్షన్లను వెంటనే ఎత్తివేయాలని కార్యదర్శులను పలు రకాలుగా వేధించడం మానుకోవాలని, కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. సస్పెన ్షన్లను వెంటనే రద్దు చేయాలని జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య క్రమాల్లో ్ల ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ, ఎంపివో తిరునగరు గోపి, అబ్దుల్ సుభానీ, కన్నెకంటి శైలజ,



చంద్రకళ, అబ్దుల్ రహమాన్, మహ్మద్ అబ్దుల్ ఫరీద్, ఆకాశపు పవన్‌కుమార్, షేక్ మోసిన్, పందిళ్లపల్లి గురవారెడ్డి, కొత్త ఉపేందర్, కనిశెట్టి నాగే ంద్రబాబు, గుగులోతు నాగలక్ష్మి, షేక్ రషీద్, బండి రామకృష్ణ, కాంపాటి వెంకటేశ్వర్లు, మూనావత్ శ్రీనివాసరావు, గోరుగంటి దీప్తి, చక్కెర రాజశేఖరరెడ్డి, చక్రవ ర్తి, రాంబాబు, అశ్వ ని, కృష్ణవేణి, సందీప్‌తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

ప్రభాతవార్త, సూర్యాపేట :



భారత భవితవ్యం అంగన్వాడీ టీచర్ల చైతుల్లో ఉందని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ తెలిపారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని విజయ ఫంక్షన్ నందు ఐసిడిఎస్ ప్రాజెక్టు సూర్యాపేట అర్బన్ వారు పోషణ అభియాన్‌లో భాగంగా పోషణ మాసం ప్రాజెక్టు లెవెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పిలల్లకు అందించే పౌష్టిక ఆహారం వారు నేర్పే బోధన వల్ల భవిష్యత్తులో పిల్లల ఆరోగ్యవంతంగా ఉండి అన్నింటిలో పోటీపడతారని కలెక్టర్ తెలిపారు. మూడు సంవత్సరాల వయసు నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు పిల్లల యొక్క మెదడు అభివృద్ధి చెందడానికి పోషకాహారం చాలా అవసరం ఉంటుందని అంగన్వాడీలలో ఉన్న పిల్లలను జాగ్రత్తగా పోషణ లోపం లేకుండా చూడాలని, పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు తప్పక హాజరయ్యేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. గర్భవతులు మంచి ఆహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యవంతంగా పుడతాడని అంగన్వాడి ఆరోగ్య కార్యకర్తల సేవలను ఉపయోగించుకోవాలని బాలింతలకు తల్లిదండ్రులకు కలెక్టర్ తెలిపారు. గర్భిణీలకు బాలింతలకు మరియు పిల్లలకు పౌష్టిక ఆహారం, వ్యక్తిగత శుభ్రత వంటి విషయాలపై సందేశం ఇచ్చారు. ప్రత్యేకంగా అంగన్వాడి సేవలు పొందలేనటువంటి వలస కార్మిక కుటుంబాల పిల్లల పట్ల సరియైన నిబద్ధతతో పనిచేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు కలెక్టర్ సూచించారు. అనంతరం కలెక్టర్ చేతుల మీదుగా సామూహిక అన్నప్రాసన, అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమఅధికారి నరసింహారావు ప్రాజెక్టు సిడిపివో సుబ్బలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ పోషణ అభియాన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సూపర్వైజర్స్, మహిళా సాధికారత అధికారులు పోషణ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్లు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ తెగువను చాటిన మహిళ ఐలమ్మ

**చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు**



**కట్టంగూర్, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** భూమి కోసం, భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని మండల పంచాయతీ అధికారి చింతమల్ల చలపతి పేర్కొన్నారు. గురువారం చాకలి అయిలమ్మ 129వ జయంతి కార్యక్రమాన్ని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్య క్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఓ.సులోచన, జూనియర్ అసిస్టెంట్ శివశంకర్, ఏపీవో కడెం రామ్మోహన్, ఏపీఎం కస్పరాజు సైదులు, సీసీలు కారింగు శంకర్, రాఘవేంద్ర, వెంకన్న, మల్లీశ్వరి, కంప్యూటర్ ఆపరేటర్లు గోవిందు, లక్ష్మణ్, ఇందిరా, శాంతి సిబ్బంది పాల్గొన్నారు.

**రజక సంఘం ఆధ్వర్యంలో...**చాకలి ఐలమ్మ గారి 129వ జయంతిని పురస్కరించుకొని కట్టంగూరు మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, రెడ్డిపల్లి మనోహర్, చెరుకు నాగరాజు, రెడ్డిపల్లి వీరస్వామి, చెరుకు సైదులు, రెడ్డిపల్లి సైదులు, చెరుకు శ్రీను, చెరుకు లక్ష్మయ్య, రెడ్డిపల్లి సైదులు, చిక్కుల లింగస్వామి, రెడ్డిపల్లి నాగరాజు, తోగరవెల్లి శంకర్, రెడ్డిపల్లి నరసింహ, అక్కెనపల్లి భాస్కర్, కొండ్రాస్ శంకర్, రాజు రాచకొండ యాదయ్య, పోగుల రాజేందర్, అంతటి రమేష్, చెవుగోని కన్నయ్య, అంతటి రాజు, ఎరుకల శీను, గుండు ఉపేందర్, చేరుకు నరేష్, మేకల సాంబయ్య ు పాల్గొన్నారు.

## జానయ్యగౌడ్‌కు దైద రవీందర్ ఘననివాళులు

**కట్టంగూర్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త** మండలకేంద్రానికి దివంగత నేత, మాజీ సర్పంచి యర్కల జానయ్యగౌడ్ చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి నాయకులు దైద రవీందర్ పేర్కొన్నారు. ఈమేరకు గురువారం మాజీ సర్పంచి యర్కల జానయ్యగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా జానయ్యగౌడ్ చేసిన సేవలను కొనియాడి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో మేడి ఇద్దయ్య, యర్కల మల్లేష్‌గౌడ్, ఎం.డి.యూసూఫ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఐలమ్మ జయంతి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఐలమ్మ ఆశయ సాదన కోసం మహిళలు కృషి చేయాలని తహసిల్దార్ రవికుమార్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో రజక సంఘం ఆధ్వర్యంలో మండల సీపీయ శాఖ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు నాయక్, రజన సంఘం నాయకులు ఎలిమినేటి బుచ్చయ్య, నర్సింహా, నగేష్, మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, నాయకులు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్‌గౌడ్, టీ.కాశీనాథ్, టీ.మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, వివిధ శాఖల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మేళ్లచెరువు విద్యాధికారిగా కాకుమాను వెంకటరెడ్డి

మేళ్లచెరువు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త



స్థానిక మండల విద్యా కార్యాలయంలో గురువారం జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయుడు కాకుమాను వెంకటరెడ్డి మండల విదా ్యధికారిగా బాధ ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో పని తీరు మెరుగుపడేందుకు, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తానని, వి ద్యార్థులందరికీ నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందే విధంగా శ్రద్ధ తీసుకుంటానని, విద్యార్థులకు విద్యా రంగంలో, క్రీడారంగంలో మేళ్లచెరువు మండలాని ్న అగ్ర స్థానంలో ఉంచేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా నాటి నుంచి నేటి వరకు ఎంఈవో ఉన్న సైదానాయక్, ఖాజా అజ్గర్ అలీ, నారపురెడ్డితో పాటుఉపాధ్యాయ సంఘాలు, నాయకులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి హామీని నెరవేర్చుతా

**దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్**



**డిండి,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త** ఎన్నో ఏళ్ల చిరకాల కోరిక అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటుతో నెరవేరిందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ వెల్లడించారు. గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యఆరోగ్య కేంద్రంలో నూతన అంబులెన్స్ ను ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు ఏవైతే ప్రజలకు వాగ్దానాలు ఇచ్చిననో వాటన్నింటినీ చేస్తానని ఒకవేళ నేను మరిచినట్లయితే నాకు వినతుల ద్వారా తెలియజేస్తే కచ్చితంగా అట్టి పనులు చేసి పెడతానని ఈ సందర్భంగా తెలిపారు. అదేవిధంగా అంగడి బజార్లో మూడు కోట్ల 50 లక్షలతో సెంట్రల్ లైటింగ్‌తో రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని, రుణమాఫీ చ్చకొరకు ప్రభుత్వం కట్టుబడి ఉంది కొన్ని తప్పులు వలన ఇంకా 4లక్షల 50 వేల మందికి రుణమాఫీ కాలేదని ఈ దసరా వరకు వారందరికీ నాలుగో విడత రుణమాఫీ విడుదల చేస్తామని తెలిపారు. ఎవరైతే రెండు లక్షల పైసలు మాఫీ వారందరికీ కూడా రెండు లక్షల పై చిలుకు ఉన్నటువంటి పేమెంట్ కట్టేసుకుంటే వారికి కూడా రెండు లక్షలు అకౌంట్లో జమేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు చాలా క్లియర్ గా ఎమ్మెల్యేలకు అందరికీ చెప్పడం జరిగింది నాయకులు ఈ విషయంపై స్పష్టంగా ఉండాలన్నారు. అనంతరం వావిల్‌కోల్‌లో పల్లె దవఖాన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ నాయకులు భాస్కర్ రెడ్డి, జంగారెడ్డి, బగవంతరావు, మేకల కాశన్న, బాధమోని శ్రీనివాస్‌గౌడ్, వావిళ్ల సలయ్య పోలం లక్ష్మణ్, పోల వెంకటేష్, పున్న దినేష్, గడ్డమీది సాయి, కటికర్ల రామలక్ష్మణ్ గుర్రం రాములు, బుషిపాక వెంకటయ్య, తవిటి శ్రీశైలం, సిపిఐ నల్గొండ జిల్లా సమితి సభ్యులు తూము బుచ్చిరెడ్డి, శ్రీరామదాసు కనకాచారి, మైనొద్దీన్, విజేందర్రెడ్డి, బొల్లె శైలేష్, యనమల నవీన్, హుస్సేన్, యనమల్ల నవీన్, హుస్సేన్, కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ పథకంపై అవగాహన సదస్సు

**డిండి, సెప్టెంబర్ 26,ప్రభాతవార్త** డిండి మండలంలోని తవకలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు హెచ్‌బి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంలో జిల్లా బాలల పరిరక్షణ పథకంపై ఐసిడిఎస్ సిబ్బంది అంజలి బాలబాలికలకు వివరించారు. చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ గురించి వివరించారు. 18 సంవత్సరాల నిండిన బాలికలకు 21 సంవత్సరాలు నిండిన బాలురకు మాత్రమే వివాహం చేయాలని ఆమె అన్నారు. బాల బాలికలకు పౌష్టిక ఆహారం తీసుకోవలసిన అవగాహన గురించి వివరించారు. పల్లె దావఖాన సిబ్బంది స్నేహ రేనమ్మతో పాటు ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, పాఠశాల టీచర్స్, అంగన్వాడి టీచర్స్ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగు వర్సిటీ పేరు మార్చవద్దు

## ..జిల్లా అదనపు కలెక్టర్‌కు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినతి

*చండూరు రూరల్,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

తెలుగు వర్సిటీ పేరు మార్చవద్దు అని పొట్టి శ్రీరాములు పేరును అలాగే ఉంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ గురువారం జిల్లా అదనపు కలెక్టర్



పూర్ణచందర్‌రావుకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్ల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్, మాజి అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కార్యదర్శి యామా దయాకర్, సముద్రాల వెంకటేశ్వర్లు, చండూరు పట్టణ 2వ వార్డు కౌన్సిలర్



మంచుకొండ కీర్తి సంజయ్, సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు సోమ నర్సింహ, మాజి అధ్యక్షులు జవహర్‌బాబు, పట్టణ అధ్యక్షులు కర్నాటి శ్రీనివాస్, సంతోష్, రాజశేఖర్, తాడిశెట్టి వెంకన్న, బిజెపి సీనియర్ నాయకులు తడకమల్ల శ్రీధర్, సాగర్, జగ్గయ్య, అన్ని మండలాల నాయకులు ,మహిళా జిల్లా అధ్యక్షులు పందిరి గీ, నల్లగొండ మున్సిపల్ కౌన్సిలర్ యామ కిత, గీత, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

## ....పాల్గొన్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

*మర్రిగూడ,26సెప్టెంబర్,(ప్రభాతవార్త):*

ఆత్మగౌరవం, భూమికోసం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని ,నేటి మహిళలకు స్ఫూర్తి అని మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గురువారం మర్రిగూడ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని ఆవిష్కరించారు. ఆమె జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి నిరంకుశ నిజాం రాచరిక పాలకు, జమీందారుల అణచివేత, ఆగడాలకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేసిందని అన్నారు. ఆమె స్ఫూర్తితో కుటుంబాలలో చిచ్చు పెడుతున్న తాగుడు మహమ్మారిని నిర్మూలించాలని మహిళలకు పిలుపునిచ్చారు. మన కోసం మన గడ్డకోసం ,పేదలకోసం పోరాటం చేసిన వ్యక్తులను గుర్తుంచుకోవాలని ,ఇంత వ్యక్తిత్వం ,గొప్ప



తెగువ ఉన్న ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నా మన్నారు .ఆత్మగౌరవానికి ,తెగువకు ప్రతీక ఐన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మర్రిగూడెం మండలానికి చెందని వెంటంపేట బాలయ్య సోదరులను అభినం దించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతోఆటు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, నల్లగొండ డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ ఒడ్డి, మర్రిగూడెం మంల కాంగ్రెస్ ముఖ్య నాయకులు ,బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే

*నకిరేకల్ 26 ప్రభాతవార్త*

చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శంకర్ నాయక్, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొని దొరలు, దేశ్‌ముఖ్‌లు, రజాకార్లను గడగడలాడించిన ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా పోరాటాలను కొనసాగించాలని అన్నారు. నిజాం ప్రభువు హైదరాబాద్ సంస్థానంలో రజాకార్లు, దొరలు, జాగిరిదార్లు, పేదలు, బడుగు బలహీన వర్గాలపై దాడులు చేస్తూ క్రూరంగా ప్రవర్తించి ప్రజలను గోసపెట్టారని ఈ పరిస్థితులలో విసునూరి రామచంద్రారెడ్డి ఆగడాలను, దౌర్జాన్యాలను ఎదురించిన వీరనారి కమ్యూనిస్టు ఐలమ్మ సాయుధ పోరాటాన్ని నడిపిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోఠిలోని మహిళ విశ్వ విద్యాలయానికి వీర వనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం



జరిగిందని అదేవిదంగా చాకలి ఐలమ్మ మనమరాలు శ్వేతను రాష్ట్ర మహిళ కమిషన్ స బ ్ య రా లి గా నియమించి గౌర వించడం జరిగిందని చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మా ప్రజాపాలన కొ న సా గి స్తా వ ం ని అన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

*నాగార్జునసాగర్ 26 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత, తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం దోపిడి నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్స్‌ఫెక్టర్ బీసన్న అన్నారు. గురువారం నాగార్జునసాగర్ విజయ విహార్ నందు రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన చిట్యాల ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాగర్ సిఐ బీసన్న, విజయపురి టౌన్ ఎస్ఐ సంపత్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సిఐ బీసన్న మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి మహిళ శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అన్నారు. ఎస్ఐ సంపత్‌గౌడ్ మాట్లాడుతూ గలమెత్తి భూ పోరాటానికి నాంది పలికిన ఐలమ్మ బహుజన ఆత్మగౌరవానికి పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. అనంతరం చిట్యాల ఐలమ్మ సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ ఆదాస్ నాగరాణి విక్రం, రజక సంఘం నాయకులు జంగయ్య, భూషరాజుల కృష్ణయ్య, కర్ణ శరత్‌రెడ్డి, ఓర శ్రీనివాస్, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, ఇస్తారి, వెంకన్న, బలరాం, మధు, విజయ, రామ్మోహన్, శ్రీరాములు, వేణు, దుర్గయ్య, జగన్, శ్రీను, ముంతానాయక్, మోహన్ నాయక్, విష్ణుమూర్తి, చంద్రమౌళి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సీజ్ చేసిన ఇసుక డంపులను అక్రమంగా తరలింపు

*తిరుమలగిరి 26 ప్రభాతవార్త*

తిరుమలగిరి మున్సిపాలిటీ అనంతారం గ్రామ సమీపంలో సి 5 ఇన్‌ఫ్రా కంపెనీ ప్రాంతంలో సీజ్ చేసిన ఇసుక డంపులను ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. జెసిబిల సహాయంతో పట్టపగలే ట్రాక్టర్లను నింపుకోని విక్రయిస్తున్నట్లు సమాచారం. అనంతారం బిక్కేరు



పైన చెక్ డ్యాం నిర్మించే సి 5 ఇన్‌ఫ్రా కంపెనీ తమ మెటీరియల్ నిల్వ చేసే ప్రాంతంలో సుమారుగా 250 టిప్పర్ల ఇసుకను అక్రమంగా డంప్ చేసి లారీల ద్వారా హైదరాబాద్ తరలిస్తుండగా అనంతారం గ్రామ ప్రజలు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు కొందరు కలిసి దాన్ని నిలిపివేశారు. 14 మే 2022లో అప్పటి తహసీల్దార్ సంతోష్‌కిరణ్ ఇసుక డంప్‌ను సీజ్ చేశారు. ఈ మధ్య కాలంలో సి 5 ఇన్‌ఫ్రా కంపెనీ వేసిన షెడ్లను అన్నిటిని తొలగించారు. ఉన్న ఇసుకపై కొందరు ట్రాక్టర్ యజమానుల కన్ను పడింది. ఇసుక డంపులను అక్రమ రవాణా చేసే కొందరు జెసిబి సహాయంతో టిప్పర్లు, ట్రాక్టర్లతో ఇసుకను రవాణా చేస్తూ కాజేస్తున్నారు. అక్రమంగా ఇసుకను రవాణా చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర

*నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త*

చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకోని గురువారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వీరనారి



చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జమీందారులను, రజాకారులను ఎదిరించి బాంచన్ కాళ్ల మొక్కుతా అనే పరిస్థితి నుండి బంధూకుని చేతబట్టి అందరికి ధైర్యాన్ని, స్ఫూర్తిని నింపిన వీరవనిత అని అన్నారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకోని నేటి మహిళలు ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. స్పెషల్ కలెక్టర్ నటరాజ్, కలెక్టర్ కార్యాలయ ఏఓ మోతిలాల్, వివిధ విభాగాల అధిపతులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

*డిండి, సెప్టెంబర్ 26,(ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా గురువారం డిండి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తాసిల్దార్ కార్యాలయంలో ఆమె జయంతి వేడుకలను నిర్వహించారు .ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంబటి ఆంజనేయులు, డిప్యూటీ తాసిల్దార్ ఉద్ధవత్ రాఘ్యనాయక్ ఆర్ఐ శ్యాంనాయక్, సూపరిండెంట్ డానియల్ ,ఏపిఎం పురుషోత్తం, ఏపీఓ జయరాజ్, శివానందం, శివాజీ, పీటర్, సురేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.